# వక్ఫ్ సవరణపై సుప్రీంకు వైసీపీ

ఏప్రిల్ 16న విచారణకు రానున్న పిటిషన్



2

కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ మంగళవారం 15 ఏప్రిల్ 2025
సంపుటి: 15, సంచిక: 8 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



## శ్రీవారికి తలనీలాలు సమర్పించిన పవన్ సతీమణి

కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు

2

# వర్గీకరణ అమలుకు ఉత్తర్వులు

## మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సీఎం రేవంత్



**హైదరాబాద్ ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్–ఎ లో అత్యంత వెనుకబడిన కులాలకు ఒక శాతం రిజర్వేషన్, గ్రూప్–బి లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్– సిలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించ నున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహద పడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్దత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూ భారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు.



# అమల్లోకి భూ భారతి

ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు

జూన్ 2 నాటికి పూర్తిస్థాయిలో అందుబాటులోకి

సాంకేతిక సమస్యలు రాకుండా అధ్యయనం

కొత్త పోర్టల్ ప్రారంభించిన సీఎం రేవంత్

**హైదరాబాద్ ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** ధరణికి చెల్లుచీటీ పలికిన ప్రభుత్వం భూభారతి తసుకొచ్చింది. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శిల్పకళా వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'భూ భారతి' పోర్టల్ ప్రారంభమైంది. తొలుత ఈ కార్యక్రమాన్ని మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఈ పోర్టల్ అందుబాటులోకి రానుంది. ప్రజల నుంచి అవసరమైన సూచనలు స్వీకరించి, తగిన మార్పులు చేయాలని ఇప్పటికే రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. ప్రజల నుంచి వచ్చే స్పందన మేరకు ఈ పోర్టల్‌ను ఎప్పటికప్పుడు ఆధునీకరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ..మిగతా 2లో

## ఇన్చార్జి మంత్రి ఆమోదం తరువాతే... ఇళ్ల లబ్దిదారులను ప్రకటించాలి

భూ భారతిపై సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాలి

భూ భారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే

నీటి ఎద్దడి నివారణకు వేసవి యాక్షన్ ప్లాన్ అమలు

కలెక్టర్లతో సమావేశంలో సీఎం రేవంత్

2

## అంబేడ్కర్‌ను అడుగడుగునా...

# అవమానించిన కాంగ్రెస్

### గచ్చిబౌలి భూముల్లో ప్రకృతిని విధ్వంసం చేసి జంతువులను చంపుతున్న కాంగ్రెస్

ముస్లింలపై ప్రేమ ఉంటే కాంగ్రెస్ అధ్యక్షుడిగా వారిని ప్రకటించండి

అంబేద్కర్‌ను రెండుసార్లు ఎన్నికలలో ఓడించిన కాంగ్రెస్

మేము ప్రకృతిని రక్షిస్తుంటే వారు విధ్వంసం సృష్టిస్తున్నారు

గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు

వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్

అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారు

హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ



**చండీఘడ్ ఏప్రిల్ 14(నిఘా న్యూస్)::** అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ..మిగతా 2లో

## గచ్చిబౌలి భూములపై... ప్రధాని అబద్ధాల ప్రచారం

2

కోర్టు పరిధిలో ఉన్న కేసుపై ప్రధాని స్పందన ఎవరికోసం..

మేము అడవులను నరకలే, జంతువులను చంపలే

ప్రధాని వ్యాఖ్యలను ఖండించిన భట్టి, శ్రీధర్ బాబు



## ధరణిని బంగాళా ఖాతంలో విసిరేసాం

కాంగ్రెస్ హామీ మేరకు భూ భారతి పోర్టల్ తెచ్చాం

రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

**హైదరాబాద్ ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. దొరలకు, భూస్వాములకు అనుకూలంగా ధరణి పోర్టల్‌ను రూపొందించారని విమర్శించారు. 'భూ భారతి' పోర్టల్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులకు కంటి మీద నిద్రలేకుండా చేసే చట్టం చేసిందని ఆరోపించారు. ధరణి ఆరాచకాల ఫలితం అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు ఉపయోగపడే పోర్టల్ తెచ్చాం. ప్రజలు ఆమోదించని చట్టం కాబట్టే,ధరణిని పక్కన పడేశాం. కలెక్టర్ దగ్గర ఉన్న అధికారాలను వికేంద్రీకరణ చేశాం. వివిధ రాష్ట్రాల్లోని భూ చట్టాలన్నింటినీ అధ్యయనం చేసి ఉత్తమ చట్టం రూపొందించాం. హరీశ్‌రావు వంటి నేతల సూచనలు కూడా స్వీకరించాం. ముసాయిదాను మేధావులు, రైతుల ముందు పెట్టామని పొంగులేటి తెలిపారు. దొరల కోసం నాడు కేసీఆర్ ధరణి తెచ్చారని ..మిగతా 2లో

## కాంట్రాక్టర్ దగ్గర .... 78 లక్షల కమిషన్ నొక్కేశారు

భూమనపై టీటీడీవో ఈఓ శ్యామల రావు ఆరోపణ

2

## జగన్ హెలికాప్టర్లో వస్తే... కింద ఉన్న చెట్లను నరికేశారు

వైసీపీ హయాంలో భయంకరమైన వాతావరణం

అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక

పొన్నెకల్లులో అంబేడ్కర్ జయంతి వేడుకల్లో చంద్రబాబు



**గుంటూరు ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా ..మిగతా 2లో

## రాజ్ కసిరెడ్డి కోసం... హైదరాబాద్‌లో సిట్ వేట



పరారీలో ఉన్న కసిరెడ్డి కోసం

10 బృందాల గాలింపు

ఏపీ మద్యం కుంభకోణంలో దర్యాప్తు ముమ్మరం

2

## అంబేడ్కర్ విధానాలే దేశానికి శ్రీరామరక్ష

అంబేడ్కర్ చూపిన మార్గంలోనే తెలంగాణ సాకారం

దళితులకు అభయహస్తం ఎప్పుడిస్తారో చెప్పాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



**హైదరాబాద్ ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే కారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆధునిక భారతావనికి పునాదులు వేశారని తెలిపారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదని వెల్లడిరచారు. ఆయన వల్లనే తెలంగాణ కల సాకారమయ్యిందని అన్నారు. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అని చెప్పారు. అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టారన్నారు. దళితబంధు లాంటి పథకాన్ని అమలు చేసిన దమ్మున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. అబద్ధపు ప్రచారంతో ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తున్నదని, దళితులకు అంబేద్కర్ అభయహస్తం ఇంకెప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. రూ.12 లక్షల కాదుకదా 12 రూపాయలు కూడా ..మిగతా 2లో



## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

చంద్రగిరి ఏప్రిల్ 14(నిఘా న్యూస్): పాకాల మండలం, ఎమ్మెల్యే పులివర్తి నాని స్వగ్రామం పులివర్తివారిపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పులివర్తి నాని దంపతులు,కుటుంబ సభ్యులు సోమవారం నిర్వహించారు. గ్రామంలోని రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో కుటుంబ సమేతంగా పులివర్తి నాని కుటుంబ సభ్యులు పాల్గొని,సాంప్రదాయ పద్దతులలో శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించినారు. కార్యక్రమానికి భారీగా తరలి వచ్చిన భక్తులు,గ్రామస్తుల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.



## బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్

బెల్లంకొండ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత న్యాయ కోవిదుడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అన్నెపురెడ్డి నర్సిరెడ్డి కో-ఆప్షన్ నెంబర్ దరియ పోకాల పాటి మౌలాలి గడ్డిపర్తి చిన్నబాబు భద్రయ్య కందిపాడు సర్పంచ్ పాప బీసీ నాయకులు గిమిడి కోటి నాగయ్య రహిమాన్ చంద్రారెడ్డి బద్దూరి శ్రీనివాస్ రెడ్డి వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ దగ్గర .... 78 లక్షల కమిషన్ నొక్కేశారు

తిరుపతి ఏప్రిల్ 14(నిఘా న్యూస్): గత ప్రభుత్వ హయాంలో తిరుమల గోశాలలో గోదానా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలరావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారనీ, వ్యాధి సోకిన గోవులను,మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండుసార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించుకోలేదని ఈవో శ్యామలరావు అన్నారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలి కొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకున్నాయి. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

## ఇన్చార్జి మంత్రి ఆమోదం తరువాతే... ఇళ్ల లబ్ధిదారులను ప్రకటించాలి

హైదరాబాద్ ఏప్రిల్ 14(నిఘా న్యూస్): భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు, తాగు నీటి సరఫరా అంశాల్లో నిర్లక్ష్యం సహించబోమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ ఎక్కడా లోపాలు జరగకుండా చర్యలు తీసుకోండి. భూ భారతి చట్టంపై కలెక్టర్లకు పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. జిల్లాలోని ప్రతీ మండలంలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులకు కలెక్టర్లు హాజరు కావాల్సిందే. చట్టంపై ప్రజలకు సరళంగా వివరించాలి. ప్రతీ నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలి.ప్రతీ నియోజకవర్గానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించాలి. జిల్లా ఇంచార్జి మంత్రి ఆమోదం తరువాతే తుది లబ్ధిదారుల జాబితా ప్రకటించాలని సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో జిల్లాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలి. నీటి లభ్యత ఆధారంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టిసారించండి. ఎక్కడా తాగు నీటి సమస్య రాకూడదు. ఎప్పటికప్పుడు నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకుంటూ తాగునీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండని అధికారులను ఆదేశించారు.

## రాజ్ కసిరెడ్డి కోసం... హైదరాబాద్లో సిట్ వేట

విజయవాడ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్): ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి సిట్ విచారణకు పలుమార్లు గైర్హాజరు, ప్రస్తుతం పరారీ హైదరాబాద్‌లో కసిడ్డి కోసం 10 ప్రత్యేక సిట్ బృందాల గాలింపు అరేటా హాస్పిటల్, కసిరెడ్డి నివాసం, కార్యాలయాల్లో విస్తృత సోదాలు. కుటుంబ సభ్యులు, సన్నిహితుల ద్వారా ఆచూకీ గుర్తించే ప్రయత్నం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడిగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి కోసం ఏపీ పోలీసుల ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గాలింపును తీవ్రతరం చేసింది. ఈ క్రమంలో సిట్ అధికారులు హైదరాబాద్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా కసిరెడ్డికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న ప్రదేశాల్లో విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. మద్యం కుంభకోణం దర్యాప్తులో భాగంగా రాజ్ కసిరెడ్డి పాత్ర కీలకమని సిట్ అధికారులు ముందునుంచీ భావిస్తున్నారు. ఈ కేసు విచారణకు హాజరు కావాలంటూ గతంలోనే ఆయనకు నోటీసులు జారీ చేసినప్పటికీ, కసిరెడ్డి స్పందించలేదని, విచారణకు గైర్హాజరై తప్పించుకు తిరుగుతున్నారని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# జగన్ హెలికాప్టర్లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు

మొదటి పేజీ తరువాయి...

తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు. దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు. పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు. అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేడ్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు-భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు. ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను. చిన్న రేకుల ఇంట్లో ఉంటున్నారు. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

## అంబేడ్కర్‌ను అడుగడుగునా... అవమానించిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి...

ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే, తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేడ్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేడ్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ, ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు.

## వక్ఫ్ సవరణపై సుప్రీంకు వైసీపీ

అమరావతి ఏప్రిల్ 14 (నిఘా న్యూస్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వక్ఫ్ సవరణ చట్టం 2025ను వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొత్త చర్చ తెరలేసింది. పార్లమెంటు ఇటీవలే ఈ చట్టాన్ని ఆమోదించింది. అయితే వైసీపీ ఈ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబించిందనే ఆరోపణలు ఎదుర్కొంటోంది. లోక్‌సభలో బిల్లును వ్యతిరేకించిన వైసీపీ, రాజ్యసభలో సమర్థించిందని కూటమి పార్టీలు విమర్శిస్తున్నాయి. ముస్లిం సమాజానికి అనుకూలమని భావించే వైసీపీకి ఈ ఆరోపణలు పెద్ద సవాలుగా మారాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం ద్వారా వైసీపీ తన వైఖరిని తెలియజేయాలని భావిస్తున్నట్టు సమాచారం. అయితే ఈ పని మరిన్ని సమస్యలకు దారితీసే అవకాశం ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2025ను ఏప్రిల్ 2న పార్లమెంటు ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. లోక్‌సభలో వైసీపీ ఎంపీలు ఈ బిల్లును వ్యతిరేకించారు. అయితే రాజ్యసభలో ఈ బిల్లుపై వైసీపీ నేతలు స్పష్టమైన స్థానం తీసుకోలేదని, ఆ బిల్లుకు అనుకూలంగా వ్యవహరించిందనే ఆరోపణ లున్నాయి. విప్ జారీ చేసినా కూడా అనుకూలంగా వ్యవహరించడం దేనికి సంకేతం అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీకి తలొగ్గి వైసీపీ రాజ్యసభలో అనుకూలంగా వ్యవహరించిందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నిశ్శబ్దంగా ఉండడం ద్వారా ఈ బిల్లును సమర్థించినట్లయిందని కొందరు చెప్తున్నారు. ఈ పరిణామాలు వైసీపీకి పెద్ద సమస్యగా మారాయి. తాము వ్యతిరేకించామని వైసీపీ ఎంపీలు ఎంత చెప్పినా అనుమానాలు మాత్రం నివృత్తి కాలేదు. రాజ్యసభలో తమ వైఖరి విమర్శలకు తావిచ్చినట్లు వైసీపీకి అర్థమైంది. దీని వల్ల ముస్లిం సమాజంలో అసంతృప్తి పెరిగింది. ఈ ఆరోపణలను తిప్పికొట్టేందుకు వైసీపీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ చట్టం ముస్లిం సమాజ హక్కులను ఉల్లంఘిస్తోందని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. మైనారిటీల పట్ల తమ నిబద్ధతకు ఇది నిదర్శనం అని వెల్లడించింది. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను ఏప్రిల్ 16న విచారించనుంది. వక్ఫ్ సవరణ చట్టాన్ని బీజేపీ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా భావించి, విస్తృత చర్చల తర్వాత ఆమోదించింది. ఇప్పుడు వైసీపీ పిటిషన్ బీజేపీతో ఘర్షణకు దారితీసే అవకాశం ఉంది. వైసీపీకి రాజకీయంగా ఇబ్బందికరంగా మారవచ్చు. సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం ద్వారా మైనారిటీల మద్దతును కాపాడుకోవడం వైసీపీ ఆలోచన కావచ్చు. అయితే తాము ఎంతో కీలకంగా భావించి ఆమోదించుకున్న చట్టాన్ని కోర్టుల్లో పిటిషన్లు వేసి ఇబ్బందులు పెట్టడాన్ని బీజేపీ తేలిగ్గా తీసుకోకపోవచ్చు. అసలే ఓడిపోయి ఇబ్బందుల్లో ఉన్న వైసీపీకి ఇది కొత్త తలనొప్పి కావచ్చు. ఒకవేళ బీజేపీ ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకుంటే జగన్ పై ఉన్న కేసుల్లో కదలిక తీసుకొచ్చినా ఆశ్చర్యపోవాల్సిన ం లేదని కొందరు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అనవసరంగా జగన్ తొందరపడ్డారని అభిప్రాయపడుతున్నారు.

## శ్రీవారికి తలనీలాలు సమర్పించిన పవన్ సతీమణి

తిరుమల ఏప్రిల్ 14(నిఘా న్యూస్): ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద తితిదే అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత ఆమె శ్రీ భూవరాహ స్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్య మతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

## గచ్చిబౌలి భూములపై... ప్రధాని అబద్ధాల ప్రచారం

హైదరాబాద్ ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతోందని కంచ గచ్చిబౌలి భూముల ఇష్యూను ఉద్దేశించి ప్రధాని మోడీ హాట్ కామెంట్స్ చేశారు. ఈ క్రమంలో ప్రధాని మోడీ వ్యాఖ్యలకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ గురించి ప్రధాని మోడీ ఎందుకు అలా మాట్లాడారో మాకు తెలియదు. కానీ కంచ గచ్చిబౌలి భూముల్లో మేం చెట్లను నరకలేదు. జంతువులను చంపలేదని క్లారిటీ ఇచ్చారు. అడవులను పెంచి ప్రకృతిని కాపాడటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందని వాస్తవాలను కోర్టుకు తెలియజేస్తామని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలిలో అటవీ భూమి లేదని ఆ భూముల్లో వివిధ సంస్థలు ఉన్నాయన్నారు. మంత్రి శ్రీధర్ బాబు కూడా ప్రధాని మోడీ వ్యాఖ్యలపై రియాక్ట్ అయ్యారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని, కోర్టు పరిధిలో ఉన్న ఇష్యూపై ప్రధాని మోడీ ఎందుకు మాట్లాడారని నిలదీశారు. కంచ గచ్చిబౌలిలో అసలు అటవీ భూమి లేదన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై బీజేపీ నేతలు తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తున్నారని, వాస్తవాలను మేం కోర్టు ముందు ఉంచుతామని స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలను బద్నాం చేయకండని హితవు పలికారు.

## ధరణిని బంగాళా ఖాతంలో విసిరేసాం

మొదటి పేజీ తరువాయి...

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. ధరణితో సామాన్యులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆనాటి దొరలు తెచ్చిన చట్టం వారి స్వార్థం కోసం తెచ్చారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ధరణిని బంగాళాఖాతంలో వేస్తామన్నం, ఇప్పుడు వేశామన్నారు. ధరణితో కంటిమీద కుణుకులేకుండా చేశారన్నారు. కేసీఆర్ పేరుకు ధరణి చట్టం తెచ్చారు కానీ రూల్స్ లేవన్నారు. దొరకు తెల్లవారుజామున ఏ ఆలోచన వస్తే అదే రూల్ అని సెటైర్ వేశారు. వీఆర్వో, వీఆర్ ఏలు చెప్పినట్టు వినలేదని కేసీఆర్ అందరినీ తొలగించారు. భూభారతి చట్టంతో అధికారులు అహర్నిశలు కష్టపడ్డారు. కలెక్టర్ల దగ్గరున్న కొన్ని పవర్స్ ను కింది అధికారులకు ఇచ్చాం. పలు రాష్ట్రాల్లో ఉన్న భూచట్టాలను అధ్యయనం చేసి చట్టాన్ని రూపొందించాం. 2020 చట్టం చేయకుముందు రైతులు సంతోషంగా ఉన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉన్న రైతుల కోసం కష్టపడ్డాం. నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్ట్ గా అమలు చేస్తున్నాం. ఏప్రిల్ 17 నుంచి రెవెన్యూ అధికారులే మీ గ్రామాలకు వచ్చి సమస్యలు పరిష్కరిస్తారు. మే మొదటి వారంలో ప్రతి జిల్లాలో ఒక మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్ గా చేస్తాం. జూన్ 2 తర్వాత ప్రతి మండలానికి రెవెన్యూ అధికారులు మీ గ్రామాలకే వస్తారు. భూములున్న ఆసాములు,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ చట్టం రూపొందించే అవకాశం వచ్చినందుకు నా జన్మ ధన్యమైంది. అని పొంగులేటి అన్నారు.

# అమల్లోకి భూభారతి

మొదటి పేజీ తరువాయి...

భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్,మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, మంత్రులు ఉత్తమ్,పొంగులేటి, పొన్నం,జూపల్లి ,మేయర్ గద్వాల విజయలక్ష్మీ పలువురు నేతలు, రెవెన్యూ అధికారులు హాజరయ్యారు. పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాతుతూ ధరణి రాష్ట్ర రైతులకు ఒక పీడ కల లాంటిదని అభివర్ణించారు. ధరణి పోర్టల్‌తోనే తహసీల్దార్‌పై పెట్రోల్ పోసి హత్య చేసే పరిస్థితి తలెత్తిందన్నారు. గత 65 ఏండ్లుగా భూములకు సంబంధించిన వివరాలను రెవిన్యూ సిబ్బందే కాపాడారు.. కానీ గత బీఆర్ఎస్ పాలకులకు ధరణి వచ్చాకే రెవిన్యూ సిబ్బంది దొంగలుగా కనిపించారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపి వేలాది ఎకరాలను కొల్లగొట్టిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన భూచట్టాలను ఉన్నఫళంగా తొలగించి ధరణి పోర్టల్ తీసుకొచ్చారని ధరణితో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని అన్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి అన్ని వివరాలను పొందుపరిచిందని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి రోజున భూ భారతి చట్టాన్ని 69 లక్షల కుటుంబాలకు అంకితం చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో 100 ఏళ్లు భూముల కోసమే పోరాటం జరిగిందని, నిజాంకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య పోరాటం చేశారని గుర్తు చేశారు. పాదయాత్ర సమయంలో రాష్ట్రంలోని భూసమస్యలు తెలుసుకున్నానని.. అప్పుడే ధరణి స్థానంలో కొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం వచ్చాక ధరణిని బంగళాఖాతంలో వేస్తామని అనాడే చెప్పాం చెప్పినట్లుగానే అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్‌ను తీసేసి దాని స్థానంలో భూభారతి తీసుకొచ్చామన్నారు. వివిధ రాష్ట్రాల్లో భూచట్టాలను పరిశీలించాకే భూభారతి చట్టం రూపొందించామని తెలిపారు. అన్ని వర్గాల నుంచి సలహాలు తీసుకున్నాకే దీనిని ప్రారంభించామన్నారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా 4 మండలాలను తీసుకున్నామన్నారు. ప్రతీ గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించామన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే రెవెన్యూ సిబ్బంది ముఖ్యం. రెవెన్యూ సిబ్బందిని మా ప్రభుత్వం 100 శాతం నమ్ముతుందని పేర్కొన్నారు. తాము చేసే తప్పులకు రెవెన్యూ సిబ్బందిని బలి చేసే సంస్కృతికి మేం వ్యతిరేకమని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రెవెన్యూ శాఖను ఎలా దూషించారో చూశాం. ఎలుక దూరిందని ఇల్లు తగలబెట్టే వ్యవహారం చేశారు. కానీ రెవెన్యూ సిబ్బంది ఆత్మగౌరవమే మా ఆత్మగౌరవమని అన్నారు. 69 లక్షల మందికి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం, రెవెన్యూ శాఖ రెండు కళ్లలాంటివన్నారు.

# అంబేడ్కర్ విధానాలే దేశానికి శ్రీరామరక్ష

మొదటి పేజీ తరువాయి...

ఇద్దరని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు అంబేద్కర్ ఆలోచనలే కారణమన్నారు. ప్రజాస్వామ్యంలో మందబలంతో అవతలివారి గొంతు నొక్కేయడం ఉండకూడదని అందరితో కొట్లాడి కొత్త రాష్ట్రాల ఏర్పాటు-కు ఉన్న రాష్ట్రం అనుమతి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొంటూ రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని పొందుపర్చారన్నారు. మనం ఇప్పుడు తెలంగాణలో మాట్లాడుతున్నా మంటే దానికి కారకుడు ఒకేఒక్కరు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని చెప్పారు. బాబాసాహెబ్ ఆలోచన, ముందు చూపు చాలా గొప్పదన్నారు. అంబేద్కర్‌ను కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమని, దళిత బిడ్డ కాబట్టి దళిత జాతికి మాత్రమే నాయకుడు అన్నట్టు-గా కొందరు ఆయనను తక్కువ చేసే ప్రయత్నం చేస్తారు. స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, వారితోపాటు కొట్లాడిన వేలాది లక్షలాది మంది ఎలాగైతే కీలకపాత్ర పోషించారో, స్వాతంత్ర్యానంతరం ఆధునిక భారతావనికి అంబేద్కర్ పునాది వేసిన అద్భుతమైన నాయకుడు అంబేద్కర్. దేశానికి స్వతంత్రం వచ్చినప్పుడు చిన్న చిన్న రాష్ట్రాలు ఉండేవి. ఎన్ని భాషలు, మతాలు, కులాలు, ఉపకులాలు, సంస్కృతులు ఉండేవి. నలుగురు కలిసిఉండటం కష్టం. ఇన్ని వైవిధ్యాలున్న ఈ దేశాన్ని శాశ్వతంగా సుదీర్ఘ కాలం కలిసిఉండాలంటే ఏం చేయాలని అంబేద్కర్, డాక్టర్ ఫజల్ అలీ వంటి మేధావులు ఆలోచించి భాషా ప్రాతిపదికన రాష్ట్రాల ఏర్పాటుకు ఆలోచన చేశారు. ఆ సమయంలోనే ఒక రాష్ట్రంలో ఒక భాష ఉండాలనేది మంచి ఆలోచనే, కానీ కచ్చితంగా ఒక భాషకు ఒక రాష్ట్రం ఉండాలనడం తప్పు. ఒక భాషకు నాలుగైదు రాష్ట్రాలు ఉండొచ్చు. పరిపాలనా సౌలభ్యం చిన్న రాష్ట్రాలు ఉంటే తప్పులేదని ఆలోచన చేసిన నాయకుడు బాబాసాహెబ్ అంబేద్కర్. నాడు అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలనే మనం పాటిస్తున్నాం. 78 ఏండ్ల తర్వాత కూడా రాజ్యాంగమే మనలను కాపాడుతున్నది. దేశంలో అందరూ బాగుండాలన్నదే అంబేద్కర్ ఆలోచన అన్నారు.అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం బోధించు, సమీకరించు, పోరాడు అనే తత్వాన్ని అర్థం చేసుకుని, ఆచరణలో పెట్టిందే కేసీఆర్. పార్టీ పెట్టిన మొదటి రోజు నుంచి లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరిస్తూ, వారికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను బోధిస్తూ, వివరిస్తూ, తెలంగాణకు అన్యాయం జరిగితే పోరాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఆధారంగా రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కేసీఆర్. అలా సాధించుకున్న రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా కార్యక్రమాలు అమలుచేశారు. బిఆర్ఎస్ హయాంలో ప్రభుత్వంలో వేలాది మంది పిల్లలను అమెరికా పంపించాం, లక్షలాది పిల్లలను పటిష్టమైన పునాదివేశాం. 1022 పాఠశాలలు పెట్టి, ఒక్కో విద్యార్థిపై నెలకు రూ.10 వేలు, సంవత్సరానికి లక్షా 25 వేలు ఖర్చుపెట్టి ప్రపంచంతో పోటీ- పడేలా తయారుచేసి అంబేద్కర్ ఆలోచనను కేసీఆర్ ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్. గురుకులాలు మాత్రమే కాదు, పదేండ్ల కాలంలో 7 వేల మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇచ్చి విదేశి విద్య అభ్యసించడానికి తెలంగాణ నుంచి పంపించాం. రాజకీయాల్లో అప్పుడుఅప్పుడు ఓడుతాం.. గెలుస్తాం. అవన్నీ ఒక విషయం కాదు. కానీ కేసీఆర్ లాంటి సాహసి, స్వాప్నికుడు, దమ్మున్న నాయుడు మాత్రమే దళితబంధులాంటి కార్యక్రమాన్ని ఆలోచన చేయగలుగుతాడు. రాజకీయాలు ఆలోచించి లాభనష్టాలు బేరీజు వేసుకుని ఇస్తే సీట్లు- వస్తయా, ఇయ్యకపోతే సీట్లు- వస్తయా అని ఆలోచించేటోనికి అర్థంకూడా కాదు. ఎందుకంటే ఒక రైతుబంధు పెట్టాలన్నా ఖలేజా ఉండాలి. దళితబంధు పెట్టాలన్నా, పేదవాడికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పాలన్నా దమ్ముండాలి. ఆ దమ్మున్న నాయకుడే కేసీఆరే. వెయ్యి మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే మొదల్కెతది అన్నారు.



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించిన మున్సిపల్ రెవెన్యూ అధికారులు సిబ్బంది.
*-రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## సుల్తాన్ పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్.బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతినీ పురస్కరించుకొని సుల్తాన్ పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింగ్ ముదిరాజ్, బీజేవైఎం సీనియర్ నాయకులు నవీన్, బీజేవైఎం గ్రామ అధ్యక్షుడు జనార్దన్, నాయకులు నరేందర్,ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివశంకర్, పవన్,శివశంకర్, ప్రవీణ్, అరుణ్, గణేష్, ప్రేమ్, వేణు, అరవింద్, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ఎస్సీ ఎస్టీల అభివృద్ధే అంబేద్కర్ కు నిజమైన నివాళి



**పీలేరు/కె.వి.పల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అన్నమయ్య జిల్లా, కె.వి.పల్లి మండలం, కంభిరెడ్డిగారి పల్లి ఎస్టీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని పిలుపునిచ్చారు. వేడుకలకు ముఖ్య అతిథులుగా విశ్రాంత తహసీల్దార్ ఎం.బలరాం, సీనియర్ గిరిజన నాయకులు జీవి రమణ తదితరులు ప్రసంగించారు. గిరిజనులు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందుబాటులో ఉన్న సబ్సిడీ యూనిట్లను పొందాలని, మహిళలు డ్వాక్రా గ్రూపుల ద్వారా వడ్డీ లేని రుణాలు పొందుతూ ఆర్థికంగా స్వావలంబులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ.జి.వై.ఎస్.ఎస్ అధ్యక్షులు జానం గంగిరెడ్డి, ఉపాధ్యాయులు జానం సుజాత, పెరం రమేష్, రైల్వే విశ్రాంత ఉద్యోగి రమణయ్య, గిరిజన నాయకులు గానుగపెంట సిద్దు, నారాయణ, పులి మల్లేశ్వరి, కోట వెంకట్రామయ్య, నరసప్ప, సహదేవ్, మహేష్, గిరిజన కాలనీవాసులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్న బిజెపి

### అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి: కేఎల్ఆర్



**మహేశ్వరం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. అంబేద్కర్ 136వ జయంతి సందర్భంగా తుక్కుగూడ బస్టాండ్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం వల్లే బడుగు, బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఫలాలు అందుతున్నాయని కొనియాడారు. ఆ మహానీయుడు రాసిన సంవిధాన్ వల్ల దేశంలో స్వేచ్ఛ, సమానం, సౌభ్రాతృత్వం వెల్లు విరుస్తున్నాయని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే కుట్రను బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తోందని కిచ్చెన్న ఆరోపించారు. భీమ్ రావ్ కలలు కన్న దేశం కోసం జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ అగ్రనాయకత్వం భుజానికి ఎత్తుకుందని గుర్తు చేశారు. దేశ విచ్ఛిన్నకర శక్తులు, మత విద్వేషాలు రెచ్చగొట్టే వారిపై కాంగ్రెస్ కఠినంగా వ్యవహరిస్తోందని కేఎల్ఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ, కందుకూరు, మహేశ్వరం కాంగ్రెస్ నేతల సహా నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని కాపాడు కోవడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి

### సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్




**వైరా, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగంలో పొందుపరిచిన లౌకిక తత్వం, ఫెడరలిజం, ప్రజాస్వామ్యం, రిజర్వేషన్లకు ప్రమాదం పొంచి ఉందని, గవర్నర్ వ్యవస్థలను ఉపయోగించుకుని రాష్ట్రాల హక్కులపై దాడికి పూనుకుంటుందని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకోవడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కు అర్పించే నిజమైన నివాళని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్ అన్నారు. పార్టీ వైరా పట్టణ కార్యదర్శి చలపతి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ ప్రవేశికలో పొందుపరిచిన సామ్యవాదం, సోషలిజం అనే పదాలను తొలగించారని, పార్లమెంట్లో 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను ఎత్తివేస్తామని బహిరంగంగానే బిజెపి గత ఎన్నికల్లో మాట్లాడిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి సమ్మె హక్కును హరిస్తుందని చెప్పారు. ప్రమోషన్లు, రిజర్వేషన్లు, ప్రైవేట్ రంగంలో దొరికే ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు అమలు చేయకుండా అట్టడుగు వర్గాలను మోసం చేస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా జనాభా లెక్కలు తీసి వాటి ఆధారంగా రిజర్వేషన్లు పెంచడంతో పాటు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు కోసం చట్టాన్ని తేవాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలనలో దళితులు, గిరిజనులు, మైనార్టీలు మహిళలపై వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని అన్నారు. బాధితుల పక్షాన ఉండాల్సిన ప్రభుత్వం నిందితులకు కొమ్ము కాస్తుందని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ను అమలు చేయకుండా నీరు గారుస్తుందన్నారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ రాజ్యాంగ స్థానంలో మన ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తుందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడటంతో పాటు రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించే నిజమైన నివాళి అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడుతూ దేశంలో సామాజిక ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి కృష్ణారావు, వడ్లమూడి వెంకట్రావు, హరి వేంకటేశ్వరరావు, అనుమోలు రామారావు, బొంతు సమత, గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహనరావు, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, రాచబంటి బత్తిరన్న, గుమ్మా నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, కామినేని రవి, తోట కృష్ణవేణి, కంసాని మల్లికాంబ, భూక్యా విజయ, మాడపాటి సుజాత, తోట పద్మావతి, మల్లెంపాటి రామారావు, మల్లెంపాటి ప్రసాదరావు, మాడపాటి మల్లికార్జున్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి పురుషోత్తమ రావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి చంద్రశేఖర్, కొత్త సీతారామయ్య, పాపగంటి రాంబాబు, కురుగుంట్ల శ్రీనివాసరావు, యనమద్ది రామకృష్ణ ఓర్పు సీతారాములు, మాడపాటి వెంకటి, అమరనేని కృష్ణ, నూకల వెంకటేశ్వరరావు, దేవబత్తిని నరసింహారావు, వడ్లమూడి మధు, వెల్పుల మైఖేల్, తేజావత్ కృష్ణ, మాడపాటి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఇల్లందు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఇల్లందు మున్సిపల్ పరిధిలోని జగదాంబ సెంటర్ కూలీల అడ్డాలో సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజె ఆధ్వర్యంలో 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ అంబేద్కర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేస్ మాట్లాడుతూ, 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లాలో మహర్ కుటుంబంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మించారని ఉన్నారు. ఈయన జన్మదినాన్ని పురస్కరించుకొని భారత రాష్ట్ర ప్రభుత్వం ఈయన సేవలకు గుర్తుగా సెలవుదినంగా ప్రకటించి ఈయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని కార్యాలయాలకు ఆదేశాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో దేశమంతటా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో అన్ని విభాగాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ. ఆయన జీవితం గురించి ఆయన చేసిన సేవలను గురించి వివరించారు. స్వాతంత్ర పోరాటంలో తను ఒక శక్తిగా ఎదిగి బ్రిటిష్ వారిని ఎదిరించడమే కాకుండా భారత రాజ్యాంగంను రచించిన ఒక గొప్ప మేధావిని తను అనుభవించిన కష్టాలను ఇతరులు అనుభవించరాదని భారత దేశంలో పుట్టిన స్త్రీలు పురుషులు అందరూ అన్ని హక్కులు కలిగి ఉన్నారని గ్రహించి అందరికీ సమాన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచాడని, అన్ని కులాల వారికి హక్కులను కల్పించిన గొప్ప నేత అని మోజేష్ అన్నారు. భారతదేశ స్వతంత్ర అనంతరం భారతదేశానికి న్యాయశాఖ మంత్రిగా ఎన్నుకోబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎలిమిశెట్టి వీరన్న, దేవ్లా, సురేందర్, కంబాల శ్రీనివాసరావు, ఎస్బిఐ మాజీ మేనేజర్ ధనరాజ్, ఛానల్ చారి తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తూప్రాన్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ బస్టాండ్ పరిధిలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను ఘనంగా జరిగాయి, ముఖ్య అతిథిగా మాజీ ఎఫ్ డి సి చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి మాజీ మొదటి మున్సిపల్ చైర్మన్ బొంది రవీందర్ గౌడు ఈ కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రహదారి గుండా ర్యాలీగా వెళుతూ పాటలు పాడుతూ జై భీమ్ అని నినాదాలు చేశారు. విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ ఆనాటి రోజుల్లో అణగారిన కులాల పట్ల చూపిస్తున్న వివక్షను ఆయన స్వయంగా అనుభవించి బానిస సంకెళ్ల నుండి విముక్తి చేయడం కోసం లండన్ లో భారీస్టర్ విద్యను అభ్యసించారు.ఏది సాధించాలన్న విద్యతోనే సాధ్యమైతుందన్న దృఢ సంకల్పంతో విద్యకు ప్రాధాన్యతను కల్పించారు. భారతదేశంలోని బడుగు బలహీన వర్గాలకు పక్షాన నిలబడి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారు. మరియు భారత దేశ రాజ్యాంగ నిర్మించి అన్ని వర్గాల ప్రజలను వారికి కావలసిన రీతిలో హక్కులను రాజ్యాంగంలో పొందు పరిచారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు, అతీతంగా రాజ్యాంగాన్ని తయారు చేశారు. ఎన్నో అవార్డులు ఆయన సొంతం. నోబెల్ బహుమతి, బాబాసాహెబ్ పాల్కే, భారతరత్న, డాక్టరేట్ లు అంబేద్కర్ సొంతం అయ్యాయి. ఈ సందర్భంగా కులాలకు మతాలకు పార్టీల కతీతంగా నాయకులు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి వేడుకల్లో తూప్రాన్ ఎస్ఐ శివానందం, పోలీస్ సిబ్బంది, నాయకులు ప్రభాకర్ రెడ్డి, చంద్రారెడ్డి, తలారి మల్లేష్, సంఖ్య యాదగిరి, రామ్మోహన్ గౌడ్, మల్లికార్జున్ గౌడ్, కమ్మరి శ్రీధర్, జానకి రాములు గౌడ్, చింతల దశరథ, ఎండి.సత్తార్, అంబేద్కర్ సంఘం నాయకులు వెంకటేష్, మన్నె శ్రీనివాస్, నర్సింగరావు, ఏర్పుల లక్ష్మణ్, కే/ప్రవీణ్, సర్గల నరసింహులు, సర్గల నాగులు, గజ్జల కృష్ణ, పి.నర్సింలు, సత్యనారాయణ, యూత్ సభ్యులు, పాల్గొని విజయవంతం చేశారు.

# అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు అంబేద్కర్



### బీఎస్పీ వరంగల్ జిల్లా అధ్యక్షులు బాస్కె నాగరాజు

**వరంగల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** వరంగల్ కడిపికొండ గ్రామం నుండి హనుమకొండ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు బస్కె నాగరాజ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఉండే అణగారిన వర్గాల ఆపద్బాంధవుడు, బీసీ ఎస్సీ ఎస్టీ మత మైనార్టీ దేశంలో ఉండే 90 శాతం బహుజనుల గుండెచప్పుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో ఉండే ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించి అందరూ సమానం విద్యతోనే మనిషికి గౌరవం అంటూ రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అంబేద్కర్ అడుగుజాడల్లో మనమందరం నడవాలి. రాబోయే రోజుల్లో రాజ్యాధికారమే దిశగా ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాన్షిరాంతో సైకిల్ యాత్ర చేసిన బీఎస్పీ సీనియర్ నేత ప్రభాకర్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు వనం మహేందర్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్ వరంగల్ జిల్లా కార్యదర్శి వాస్కుల ప్రవీణ్ వరంగల్ మండల్ అధ్యక్షులు జన్ను మనోహర్ కిలా వరంగల్ మండల్ అధ్యక్షులు పోలేపాక లోకేష్ వర్ధన్నపేట ప్రధాన కార్యదర్శి పోలెపాక శ్రీధర్ వర్ధన్నపేట మండల అధ్యక్షులు రాంబాబు చిలువేరి సిద్ధార్థ్ సిలివేరి వంశీ బస్కే కరుణాకర్ బస్కే సునీత పోలేపాక రాజేంద్రప్రసాద్ కొండూరి రఘు తదితర నాయకులు పాల్గొన్నారు.



ఇల్లందు పట్టణ కొత్త బస్టాండ్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా మాదిగ జేఏసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదూరి రవి ఆధ్వర్యంలో మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమములో మాదిగ జేఏసీ భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజలింగం, మండల అధ్యక్షుడు సముద్రాల తిరుమలరావు, గౌరవ అధ్యక్షులు ఇసుకల వెంకన్న, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు తాండ్ర నాగరాజ్, మాదిగ జేఏసీ జిల్లా నాయకులు కుక్కమూడి రాంబాబు, కాశి కుమార్, నెమిలి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.
*-ఇల్లందు, 14 ఏప్రిల్ (నిఘా న్యూస్):*

## చిట్వేల్ పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ కు నివాళులు



**రైల్వే కోడూరు/చిట్వేల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజ్యాంగాన్ని రచించి దేశానికే స్ఫూర్తిదాయకమైన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని జరుపుకోవాలని భారత దేశ పౌరులుగా గర్వకారణమని చిట్వేలు ఎస్సై రఘురాం వెల్లడించారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పోలీస్ సిబ్బందితో కలిసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరికో స్ఫూర్తి నింపి రాజ్యాంగ కర్తగా నిలిచి భారత దేశ ఔన్నత్యాన్ని పెంచిన మహా వ్యక్తిగా అటువంటి వ్యక్తికి నివాళులర్పించుకోవడం భారతదేశ పౌరులుగా మనందరం గర్వించదగ్గ విషయమన్నారు. పేదల కళ్ళల్లో సంతోషాన్ని నింపిన మహనీయుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకయ్య, కానిస్టేబుళ్లు శివ, శ్రీను, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళు లర్పించిన రాగిడి, గొరిగే



**ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మల్కాజగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ, బిఆర్ఎస్ ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు పిల్లి నాగరాజు లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలకు అశాజ్యోతిగా నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనను ముందుకు తీసుకెళ్ళడమే మనం ఆయనకిచ్చే అసలైన నివాళి అని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సంజయ్,గొరిగే నాగమణి,గుండె రాజు, నర్సింహా నర్సింగ్ ఎమ్మార్పీఎస్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### గాజువాకలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




**గాజువాక, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** జీవీఎంసీ కాంట్రాక్ట వర్కర్స్ యూనియన్ గాజువాక జోన్ కమిటీ ఆధ్వర్యంలో 64,65,75, 76వ వార్డు పారిశుద్ధ్య కార్మికులు సోమవారం అంబేద్కర్ జయంతోత్సవాలు బీసీ రోడ్డు జంక్షన్లో ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి సేవలను వివరించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవాలన్నారు.

# పాకాలలో అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పులివర్తి






### చిత్తూరు రోడ్డు కూడలి నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ

**చంద్రగిరి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని విచ్చేశారు. పాకాలకు విచ్చేసిన పులివర్తి నానికి స్థానిక కూటమి నాయకులు,అన్ని సంఘాల నాయకులు కలిసి ఘన స్వాగతం పలికారు. ముందుగా చిత్తూరు రోడ్డు కూడాలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అలాగే అంబేద్కర్ భవనం వద్ద, శ్రీనివాసపురం వద్ద, పాకాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. చిత్తూరు రోడ్డు కూడలి నుండి పాకాల ఆర్టీసీ బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. పాకాల తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సంతోష్ సాయి ఆధ్వర్యంలో, అలాగే పాకాల సిఐటీయు కార్యాలయంలో మధుసూదన్ రావు ఆధ్వర్యంలో, పాకాల ఎంపీడీఓ కార్యాలయంలో పద్మనాభం నాయుడు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళులర్పించారు. మండలకేంద్రాలు, గ్రామాలలో సైతం ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులతో పాటు ఉద్యోగులు సైతం జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ కు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితన్నాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువ లేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



శంషాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు.
*–శంషాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## రైల్వే కోడూరులో అంబేద్కర్ కు ఎమ్మెల్యే నివాళి



**రైల్వేకోడూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని రైల్వే కోడూరు పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జి, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అరవ శ్రీధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మనకు రాజ్యాంగాన్ని అందించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ ఆలోచనలు ఇంకా ఇప్పటికీ సమాజానికి అవసరం. సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ తెలియాలి. ఈ రోజు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, మనం ఒక్కటిగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కూచిపూడిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మొవ్వ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మొవ్వ మండలం కూచిపూడి, దుర్గా నగర్, నరసం పాలెం, అవురిపూడి తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో సిపిఎం మండల కమిటీ బృందం పాల్గొని అంబేద్కర్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శీలం నారాయణ రావు, మండల కమిటీ సభ్యులు కాకి రాజశేఖర్, బొల్లా సుబ్ర మణ్యేశ్వరరావు, కొడాలి కరుణాకర్ రావు, పార్టీ సభ్యులు కొడాలి శ్రీనివాసరావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ళకల్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మనోహరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మనోహరాబాద్ మండలం మేజర్ గ్రామపంచాయతీ కాల్లకల్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను అంబేద్కర్ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు నత్తి మల్లేష్, పురం రవి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. భారతదేశ రాజ్యాంగాన్ని నిర్మించి చరిత్ర పుటలలో నిలిచిన మహనీయుడని దేశంలోని అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ సమకాలిన దీశాలిగా పేరు ప్రఖ్యాతలు పొందాడని ఎన్నో అవార్డులు ఆయన సొంతమయ్యాయని వారు తెలిపారు.

## అగ్నిమాపక దినోత్సవం పోస్టర్ ను ఆవిష్కరించినఎమ్మెల్యే



**మల్లాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా మల్లాపూర్ వార్డ్ కార్యాలయం వద్ద తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ, సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. పోస్టర్ లో అగ్ని ప్రమాదాల నుంచి రక్షించుకోవడానికి ముఖ్యమైన చర్యలు, ఎమర్జెన్సీ నంబర్లు, ఫైర్ సేఫ్టీ టిప్స్ ఉంటాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, చర్లపల్లి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కే చంద్రశేఖర్, మల్కాజ్గిరి ఫైర్ ఆఫీసర్ ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొల్లూరులో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఐలయ్య

**ఆలేరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఆలేరు మండలం మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈరోజు అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బీర్ల ఐలయ్యకు కొల్లూరు గ్రామ ప్రజలు ప్రత్యేకంగా సన్మానం చేసి మెమొంటోని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్, విగ్రహ దాత కుడుదల భాస్కర్, మాలమానా సంఘం కొల్లూరు గ్రామం అధ్యక్షులు దార జోగయ్య కొల్లూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, దార బాలస్వామి మాజీ సర్పంచ్ పిల్లల మరి శంకరయ్య, దార నరసింహారావు దార రవి ధార రవికుమార్, ధార రాజు,బొమ్మల శ్రీనివాస్, మాజీ పాల సంఘం చైర్మన్ దార సురేష కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గాజుల దశరథ యాదవ్ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు గాజుల వెంకటేష్ యాదవ్ కరుణాకర్ ఎండీజీఎల్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పడాలపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**తూప్రాన్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ పడాలపల్లిలో అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు కానుకుంట బాబు, ఉపాధ్యక్షులు నిరంజన్ దాసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సర్పంచ్ వెంకట్ గౌడ్ అంబేద్కర్ ని పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలు రాజ్యాంగ పరమైన హక్కులు పొందుతున్నామని స్వేచ్ఛ వాయువులు పిలుస్తున్నామని సామాన్య వ్యక్తులు రాజ్యాంగ పదవులు ఉద్యోగ అవకాశాలు వస్తున్నాయని నేటి దినాలలో మహిళలు, కార్మికులు, కర్షకులకు తమ హక్కులు పొందుతున్నారంటే దానికి ప్రధాన కారణం అంబేద్కర్అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అభిమాన బీసీ నాయకులు మట్టెల ఆంజనేయులు, గండి మల్లేష్, లంబ వెంకటేష్, బొంది మహేష్, లంబ రాజు, బొంది రంజిత్ కుమార్, బొంది మల్లికార్జున్, లంబరాజు, వి.నరేష్, ఎల్.ప్రదీప్, కే.కిరణ్, వి.మహేష్, ఈ.స్వామి, ఎం.నాగరాజు, ఎల్.ప్రదీప్, అంబేద్కర్ సంఘం సభ్యులు నీరుడి రాజు, కానుకుంట సురేష్, కానుకుంట సుదర్శన్, ముఖద్దం హేమాద్రి, ముఖద్దం సుధాకర్, మాసాయిపేట శ్రీనివాస్, కానుకుంట నవీన్, నీరుడి బెన్నీ, కనుకుంట వంశీ, దప్పు బిక్షపతి, దప్పు స్వామి, ముంద్రాతి పెంటయ్య పాల్గొన్నారు.

# రాజ్యాంగ నిర్మాతకు కాంగ్రెస్ నేతల నివాళులు



**వరంగల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం అంబేద్కర్ జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భారత గణతంత్ర రాజ్యానికి రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్గా నియమితులై, ఆ క్రమంలో ఆయన రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీకి చైర్మన్గా నియమితులయ్యారు. డాక్టర్ అంబేద్కర్ ప్రధానంగా సమానత్వం సామాజిక న్యాయం అంటరానితనం వంటి దళితుల హక్కుల కోసంపోరాడారు. ఆశయాలనుఆచరణలోపెడితేమానవుడే మహనీయుడ వుతాడు ఇదే బీఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం అని అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి కేఆర్ నాగరాజు రేవూరి ప్రకాష్ రెడ్డి ఎంపి కడియం కావ్య ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య. నగర మేయర్ గుండు సుధారాణి రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ కుస్రు పాషా రాష్ట్ర ఫైనాన్సు కమీషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య హన్మకొండ జిల్లా కలెక్టర్ కమీషనర్ తానాజీ వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బెల్లయ్య నాయక్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూచన రవళి ఈ వి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట సింగిరెడ్డి భోజనం

### సామాన్యుడితో కలిసి మెలగడమే ప్రజా ప్రభుత్వం ధ్యేయం



**మల్లాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అమలు చేస్తున్న సన్నబియ్యం పథకం పేదలకు వరంగా మారిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. సీఎం రేవంత్రెడ్డి పేదల పక్షపాతిగా సన్న బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ను అవమానించేలా పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి మల్లాపూర్ లోని నెహ్రూ నగర్ ,అశోక్ నగర్లో మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ నియోజకవర్గం కార్యక్రమ కో ఆర్డినేటర్ శోభారాణి, మేడ్చెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థలు దాడులు చేస్తున్నాయని గుర్తు చేశారు. ఈ దాడులను క్షేత్రస్థాయి నుంచే తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు సింగి రెడ్డి ధన్ పల్ రెడ్డి, సీత రామ్ రెడ్డి, హెచ్ బి.కాలనీ డివిజన్ అధ్యక్షులు కాలేపక అంజయ్య, కశెట్టి ప్రసాద్ బొంగోని ఉమేష్ గౌడ్ నెమలి అనిల్, ఎస్ వి కిట్టు, ఉదయ్ కిరణ్ విఠల్ నాయక్, శ్రీనివాస్, సురేష్ అనిల్ గుప్తా మల్లాపూర్, మీర్పేట్ కాలనీ నాయకులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో అంబేడ్కర్ కు ఘన నివాళి



**తిరుపతి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ ఎన్.మౌర్య నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమానత్వం, మానవ హక్కులు, విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమైనవి అన్నారు. ప్రతిభ ఉంటే అందరిలో ప్రత్యేక గుర్తింపు సాధించవచ్చు అనేందుకు అంబేద్కర్ నిదర్శనమని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ పాటించాలని అన్నారు. మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన చిరస్మరణీయుల బాటలో నేటి తరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, డిసిపి మహా పాత్ర, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, మేనేజర్ హసీమ్, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.



ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత, డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.
*–ఇల్లందు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైంది: పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సీఎం రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతో దళితుల్లోని అన్ని కులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని భావించిన సీఎం రేవంత్ రెడ్డి ఎన్ని రకాల అడ్డంకులు, ఇబ్బందులు ఎదురైనా వర్గీకరణ చేశారని గుర్తు చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఉప్పల్ నియోజకవర్గం వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. హోం మంత్రి అమిత్ షా నిండు పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణపేటలో పోలీసుల ప్రజావాణి



**నారాయణపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఏలాంటి ఆవేశాలకు లోను కారదని ఫిర్యాదు దారులకు ఎస్పీ సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఫిర్యాదులు పెండింగ్ లో ఉంటే వాటికి సంబంధించిన సమాచారం ఫిర్యాదు దారులకు ఫోన్ ద్వారా తెలియజేయాలని ఎస్పీ కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు యువత నడుం బిగించాలి

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత, దళిత హక్కులకు మార్గదర్శకుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ గారు, ఒక ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పిఅని డాక్టర్.బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశా నిర్దేశం చేసిన మహానీయుడని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధన దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పై లు నరేష్, రమేష్, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.



**భారతరత్న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబర్ పేట శ్రీరమణ చౌరస్తాలో అంబేద్కర్ చిత్రపటానికి సామాజికవేత్త బుర్లగుంట దీపక్ కుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు, కోటం అనిల్ కుమార్, నందు, శేఖర్,రెడ్డన్న తదితరులు పాల్గొన్నారు.**
*–అంబర్ పేట్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## అంబేద్కర్ కు నివాళులు అర్పించిన కార్పోరేటర్ రజిత రెడ్డి



**ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఉప్పల్ క్రాస్ రోడ్డు లో కాంగ్రెస్ పార్టీ ఎస్.సి సెల్ అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి ,అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. హెూం మంత్రి అమిత్ షా నిండు పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను, భారత రాజ్యాంగాన్ని అవమానించేలా వ్యాఖ్యలు చేశారన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను గౌరవించే పార్టీ కాంగ్రెస్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎస్ సి సెల్ బ్లాక్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ బజారు జగన్నాథ్ గౌడ్ తుమ్మల దేవి రెడ్డి, పసుల లూకాస్, ఖజా మౌలానా, నాగారం వెంకటేష్, లూకాస్, సుంకు శేఖర్ రెడ్డి, ప్రేమ్, బుసం రఘునాథ్ రెడ్డి,రాఘవేంద్ర గుప్తా, హనుమంతు, అల్వాల భాస్కర్, గొరిగె మహేష్, గోపాల్, జనగాం రామకృష్ణ, ఆఫ్జల్, అన్వార్, కంచమిది శ్రీనివాస్, మోహన్ నాయక్, ప్రశాంత్, చిన్నా,బాకారం అరుణ్, సుధాకర్,షేక్ వహీద్, వీరప్ప,నవీన్ యాదవ్,సురేష్, కుమార్,రాంచేందర్, కుమార్, మమతా సుశీల రేణుక,కవిత, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**వలిగొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో బైక్ ర్యాలీ తీయడం జరిగింది. అలాగే జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచన విధానంలో నడవాలని యూత్ కు పిలుపు నిచ్చారు. బోధించు సమీకరించు, పోరాడు అనే నినాదంతో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వల్లమల్ల రఘుపతి పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గాన నడవాలని వారి స్ఫూర్తిని ఉన్నత చదువులు చదివి పురోగమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్ట సురేష్, వల్లమల్ల రాజు, సంగిశెట్టి విజయ కుమార్, నీలం నరేందర్, వలమల్ల మచ్చ గిరి, సంగిశెట్టి రమేష్, ఎర్ర మచ్చగిరి, నీలం నరేష్, రావుల రాజు, సంగిశెట్టి మనోహర్, సంగిశెట్టి సుందరయ్య, సంగిశెట్టి రాములు, వల్లమల్ల స్వామి, నీలం గణేష్, నీలం సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసిన కాంగ్రెస్



**మహేశ్వరం, ఏప్రిల్ 24 (నిఘా న్యూస్):** చరిత్రలో అంబేద్కర్ నిజమైన అస్తిత్వాన్ని మాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని బీజేపీ మహేశ్వరం మండల శాఖ అధ్యక్షులు యాదేశ్ అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బీజేపీ మహేశ్వరం మండల శాఖ అధ్యక్షులు యాదేశ్ ఆధ్వర్యంలో మహేశ్వరం మండలాలో ఉన్న 16 గ్రామాలల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు,శుద్ధి చేసి, పూజ కార్యక్రమాలను చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జయంతి ఉత్సవాలను ర్యాలీతో ప్రతి గ్రామానికి ర్యాలీగా వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా యాదేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి యాదయ్య గౌడ్, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం, గిరిజన మోర్చ రాష్ట్ర నాయకులు దేశ్యా నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ మాధవ చారి, జిల్లా నాయకులు యాదయ్య, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు శ్రీనివాస్, యువ మోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్, యువ మోర్చ జిల్లా నాయకులు సాయిలు, భరత్, రఘు తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక డివిజన్ లోని కృష్ణానగర్, తులసి రామ్ నగర్ (లంక),గోల్నాక వెజిటేబుల్ మార్కెట్, సంజయ్ గాంధీ నగర్, రత్న నగర్, ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా తదితర ప్రాంతాల్లో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.

*–అంబర్ పేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## అంబేద్కర్ జయంతి వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాజా



**కోరుకొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, బహుముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బి.అర్ అంబేద్కర్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షులు, రాజానగరంమాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పేర్కొన్నారు సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పలుచోట్ల నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ముందుగా రాజమహేంద్రవరం కోటిలింగాల పేట సెంటర్ వద్ద అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో మాజీ ఏపీఐఐసీ చైర్మన్ శివరామ సుబ్రహ్మణ్యంతో కలిసి జక్కంపూడి రాజా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అలాగే రాజానగరం మండలంలో దివాన్ చెరువు. కానవరం కొత్త తుంగపాడు పాత తుంగపాడు కొండ గుంటూరు గ్రామాలలో పాల్గొని మహనీయుని విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని గొప్ప ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని డా.బి.ఆర్.అంబేద్కర్ మనకు అందించారన్నారు. అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకుని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలన అందించారని, సీఎంగా ఉన్న సమయంలో రాష్ట్రంలో అట్టడుగు వర్గాల ప్రజల కోసం వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూర్చారని మాజీ ఎమ్మెల్యే రాజా పేర్కొన్నారు.

## ఓపెన్ పాయింట్లలో.. రోజుల తరబడి పేరుకు పోతున్న చెత్త



**అంబర్ పేట్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ లో పేరుకుపోతున్న చెత్త వ్యర్థాలను రాంకీ సంస్థ ప్రతినిధులు పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా సర్కిల్ పరిధిలోని నల్లకుంట, గోల్నాక, బాగ్ అంబర్ పేట్, అంబర్ పేట్ తదితరు డివిజన్లోని ఓపెన్ పాయింట్లలో ప్రతినిత్యం భారీ ఎత్తున చెత్త పోగు అవుతుంది. బస్తీలు కాలనీలను శుభ్రం చేయగా పోగైన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ఓపెన్ పాయింట్లలో డంప్ చేస్తున్నారు. ప్రతినిత్యం మూడు పర్యాయాలు రాంకీ సంస్థ వారు ఆయా పాయింట్లలో పోగైన చెత్తను,వ్యర్థాలను లారీలలో తరలించాల్సి ఉంది. అయితే రాంకీ సంస్థ సిబ్బంది సకాలంలో చెత్త వ్యర్థాలను పాయింట్లు నుంచి లారీలలో తరలించక పోవడంతో దుర్గంధంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక్కోసారి రెండు రోజులకు కూడా చెత్తను తరలించడం లేదని వారు అంటున్నారు. వర్షం పడినప్పుడు ఇక్కడి పరిస్థితి మరి దారుణంగా ఉంటుందన్నారు. ప్రధానంగా గోల్నాక తాడి కంపౌండ్, నరసింహ బస్తీ రైల్వే ట్రాక్, బుజ్జు గల్లీ, మీసేవ, బతుకమ్మ కుంట, గోల్నాక న్యూ బ్రిడ్జ్, డీ మార్ట్, అలీ కేఫ్, అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్, పటేల్ నగర్, సిపిఎల్ రోడ్, బాపు నగర్, ఫారం గేట్ తదితర ప్రాంతాల్లోని ఓపెన్ పాయింట్లలో ఎప్పటికప్పుడు శుభ్రం చేయక పోవడంతో భారీగా చెత్త పోగవుతుందని వారు అంటున్నారు. చెత్త వ్యర్థాల కారణంగా దుర్గంధం ఒకవైపు, దోమల బెడద మరోవైపు తమను బాధిస్తుందన్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మహనీయుల బాటలో పయనిద్దాం

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**సిద్దిపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో సంఘటితం చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో మనందరం నడవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. సోమవారం సిద్దిపేట జిల్లా పాత బస్టాండ్ వద్ద, షెడ్యూల్డ్ కులాల సేవా అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బక్కి వెంకటయ్య, జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి హజరైన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నవ సమాజ స్థాపన నిర్మాణం జరగాలంటే మనందరం మహాత్మా జ్యోతిబా పూలే, బాబు జగ్జీవన్ రామ్, డా:బి.ఆర్.అంబేద్కర్ లు చూపిన బాటలో నడవాలని అన్నారు. జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ స్కూల్ లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే శాఖ పరమైన నివేదికను సమర్పించాలని, దాని ఆధారంగా మే నెలలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కేడం లింగమూర్తి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి అవగాహనతోనే సాధ్యపడుతుందని, అందుకు మనందరం భాగస్వామ్యంతో అంబేద్కర్ లాంటి మహనీయులు ఎదుర్కొన్న సంఘటలను, గుర్తు చేసుకుంటూ మహనీయుల బాటలో నడిచి వాటి ప్రతిఫలాలను తెలుసుకుని ప్రణాళికతో ముదుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్.డి.ఓ సదానందం, మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు, డి.ఎస్.డి.ఓ.హమీద్, తహసీల్దార్ సలీం, వివిధ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కులమతాలు లేని సమ సమాజం ఏర్పడాలి

### ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ముస్తాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారతీయ సమాజానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని ముస్తాబాద్ మండల తహసీల్దార్ సురేశ్ పేర్కొన్నారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య,గణ తంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని మండల నాయకులు అంబేద్కర్ జయంతి సందర్భంగా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల వ్యాప్తంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. బాబాసాహెబ్ విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.మండల కేంద్రంలో తహసీల్దార్ సురేశ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పరంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు,అన్ని పార్టీల నాయకులుప్రజలు పాల్గొని అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన వేదిక పై వక్తలు ప్రసంగిస్తూ దేశానికి ఆయన అందించిన సేవలు మరువలేనివని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమ సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగుదామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘాల మండల అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మీస శంకర్, ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సిలు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,ఎంపీడీవో బీరయ్య,మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు సర్వర్ పాష, కాంగ్రెస్,భాజాప మండలాధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, మేరుగు అంజాగౌడ్, నాయకులు చాకలి రమేశ్, కొమ్ము బాలయ్య,సుంచు మల్లయ్య,నల్ల నర్సయ్య, ఎల్లన్న, పెద్దిగారి శ్రీనివాస్,నల్ల బాబు,గీస భిక్షపతి,గజ్జెల రాజు,దీటి నర్సింలు,చెవుల మల్లేశ్, వివిధ గ్రామాల దళిత,నాయకులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. పోతుగల్ లో అంబేద్కర్ జయంతి ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో అధికారికంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి,మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు,మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఏళ్ల బాల్ రెడ్డి,పెద్దిగారి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి కొండని బాలకిషన్, నాయకులు జంగ రాజు,తోట ధర్మేందర్,నాంపల్లి రమేష్,తలారి నర్సయ్య, కోల కృష్ణ,వరి వెంకటేష్, మామిండ్ల ఆంజనేయులు వివిధ సంఘాల నాయకులు గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పడిపూజ



**ఉప్పల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శ్రీ సాయి అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి విషు సందర్భంగా పడిపూజ సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం గణపతి హెూమం, అభిషేకములు అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం, భజన అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ఉప్పల్ మాజీ శాసనసభ్యులు బెతి సుభాష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పావని రెడ్డి, అయ్యప్పస్వామి భక్తులు స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సాయి మల అయ్యప్పస్వామి దేవాలయం చైర్మన్ రేగళ్ల సతీష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మాదిరెడ్డి హరినాథ్ రెడ్డి, కోశాధికారి శేఖర్ చారి, కేఎన్. ప్రసాద్, శ్రీ సాయి అయ్యప్ప సేవ ట్రస్ట్ మెంబర్స్, మరి మోహన్ రెడ్డి, కనుకుల రజనీకాంత్ రెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, బైరి నవీన్ గౌడ్, మచ్చ శ్రీకాంత్ గౌడ్, బంక వెంకటేష్, రవీందర్ రెడ్డి కాటేపల్లి, కుమారస్వామి, చిత్తారి, నర్సింగ్ రావు సోమయ్య చారి, సురేంద్ర చారి, మధు, ఆనంద్ యాదవ్,డోలక్ సత్తిబాబు, దుర్గారావు, శ్రీనివాస్, శంకర్, ఆసి రెడ్డి, మహేందర్, శీను, రమేష్, పూజారి వినీత్ శాస్త్రి, కాలనీవాసులు అధిక సంఖ్యలో పూజలో పాల్గొన్నారు. సుమారు 400 మందికి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## కోరుకొండలో అంబేద్కర్ కు ఎమ్మెల్యే నివాళులు



**కోరుకొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** కోరుకొండ గ్రామంలో అంబెద్కర్ జయంతి పురస్కరించుకుని కోరుకొండ బస్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత, బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి సేవలను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలని, నేటి యువతకు ఆయన ఆశయాలు, ఆలోచనలు అనుసరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.దుర్గ లత



**శంషాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శంషాబాద్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీనవర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ అని వారి సేవలను కొనియాడారు. అందరూ సమానులే అని చాటి చెప్పిన మహానుభావుడని వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదానం



**అంబర్ పేట్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బాగ్ అంబర్ పేట్ అంబేద్కర్ నగర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అదనపు డీసీపీ నరసయ్య, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు మోత రోహిత్ ముదిరాజ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధికార ప్రతినిధి కోటం అనిల్ కుమార్, కాంగ్రెస్ నాయకులు లక్ పతి యాదగిరి గౌడ్, గడ్డం శ్రీధర్ గౌడ్, రావుల సుధాకర్, అంబేద్కర్ నగర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.




వలిగొండ మండల కేంద్రంలోని వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ యుగేందర్ గౌడ్ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్,అధ్యక్షులు బాలగోని హనుమంతు గౌడ్, సభ్యులు బొడిగె సుదర్శన్ గౌడ్, కూచమల్ల నాగేష్, దేశపాక కృష్ణస్వామి, దంతూరి రవిశంకర్ గౌడ్, వీసం రాజు, తదితరులు పాల్గొన్నారు.

*–వలిగొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## ప్రపంచ విజ్ఞాన శిఖరం డా.అంబేద్కర్

### బడంగ్పేట్ మున్సిపల్ కమీషనర్ పి సరస్వతి



**బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డా బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ విజ్ఞాన శిఖరం, గొప్ప ఆర్థికవేత్త అని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పి సరస్వతి అన్నారు. బడంగ్పేట్ నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆ మహనీయుడు బడుగు బలహీన వర్గాలకు బాసటగా నిలిచిన మహెూన్నత వ్యక్తి అని, ఆయన అడుగుజాడల్లో నడిచి, ఆయన ఆశయాలను ఆచరించి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్యాంసుందర్, మేనేజర్ బి నాగేశ్వరరావు, ఆర్ఓ వేణుగోపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి యాదగిరి, సీనియర్ అసిస్టెంట్లు అనూష, మమతారెడ్డి, వార్డ్ ఆఫీసర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరోనరీ ఆర్టరీ వ్యాధి (గుండెపోటుతో) అప్రమత్తం

## జనరల్ ఫిజీషియన్ డాక్టర్.హుమేర నౌశీన్



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మారిన జీవనశైలితో చిన్న పెద్ద అని వయసుకు తేడా లేకుండా ప్రజలు గుండెపోటుకు గురి కావడం. బాధాకరమైన విషయం అని ఎండి జనరల్ ఫిజీషియన్, కీళ్ల, ఎముకల వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్ హుమేర నౌశీన్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని గోల్కొండ ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యంతో సందర్శించిన ప్రజలకు తనతోపాటు వివిధ వైద్య నిపుణులు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు. కరోనరీ ఆర్టరీ వ్యాధి గుండెపోటు లక్షణాలు తెలిపారు. ఛాతి నొప్పి, పనిచేసే సమయంలో ఆయాసం, ఎడమ భుజానికి నొప్పి, శ్వాస ఆడక పోవడం, గుండె దడ, మధుమేహ వ్యాధిగ్రస్తులలో లక్షణాలు కనిపించకుండానే గుండెపోటు రావడానికి ఆస్కారం ఉందని అన్నారు. తదితర లక్షణాలతో పాటు కారణాలు వెల్లడించారు. రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ అధికం కావడం, వంశపారంపర్యంగా, అధిక బరువు కలిగి ఉండడం, ధూమపానం, మద్యపానం, గుట్కా, తంబాకు తినడం, తదితర కారణాలు తెలిపారు. గుండె అనారోగ్య సమస్యలు వివరించారు. గుండె స్పందన ఆగిపోవడం, గుండెపోటు, కార్డియోజెనిక్ షాక్, కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తాయని స్పష్టం చేశారు. ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు పోషక విలువలు కలిగిన ఆహారం సమయానుసారంగా సమతుల్యంగా భుజించాలని సూచించారు. కాలానుగుణంగా లభించే పండ్లు తినాలన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా 30 నిమిషాల పాటు వ్యాయామం తప్పనిసరి అని వెల్లడించారు. బరువును నియంత్రణలో పెట్టుకోవడం శ్రేయస్కరం. బిపి, షుగర్ ఉన్నవారు అదుపులో ఉంచుకోవాలన్నారు. పైన సూచించిన అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే అందుబాటులో ఉన్న డాక్టర్లను సంప్రదించాలని కోరారు. డాక్టర్లు ప్రాథమికంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, సంబంధిత డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తారని పేర్కొన్నారు. సంబంధిత డాక్టర్లు లక్షణాలను బట్టి ఈ.సీ.జీ పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయడం జరుగుతుందన్నారు. ఈ.సీ.జీ తోపాటు తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గుండె అనారోగ్య సమస్య ఉందని నిర్ధారణ అయితే యంజియో గ్రామ్ చేసి ఒకటి లేదా రెండు రక్తనాళాలు మూసుకుని ఉంటే స్టంట్ అమర్చడం జరుగుతుందని సూచించారు. అంతకుమించి రక్తనాళాలు మూసుకుని ఉంటే శస్త్ర చికిత్స తప్పనిసరి అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య నియమావళి పాటించి, ప్రజలందరూ గుండె అనారోగ్య సమస్యకు గురికాకుండా ఉండాలని ఆకాంక్షించారు.

# అంబేద్కర్ స్ఫూర్తిగా రాజ్యాధికారాన్ని సాధిద్దాం

### ఎస్సీ వర్గీకరణ చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు
### అంబేద్కర్ జయంతిలో ఎంఎస్పి నేత మంద కుమార్ మాదిగ



**వరంగల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తెలంగాణలో బహుజన రాజ్యాధికారాన్ని సాధిద్దామని మహాజన సోషలిస్ట్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మందకుమార్ మాదిగ పూలుపునిచ్చారు. సోమవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ లో జరిగిన 134వ జయంతి వేడుకలలో ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘమైన పోరాటం జరిగిందని ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం నేడు ఎస్సీ వర్గీకరణ చేసిందని ప్రభుత్వంతో పాటు సహకరించిన వివిధ రాజకీయ పక్షాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు ఎస్సీ వర్గీకరణతోపాటు సమాజంలోని అనేక సమస్యలపై మందకృష్ణ మాదిగ అంబేద్కర్ మార్గంలో పోరాటం చేశారని ఆయన పోరాట ఫలితంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో పాటు పేదవారికి ఆరు కిలోల బియ్యం,వృద్ధులు వితంతువులు వికలాంగులకు ఆసరా పెన్షన్లు అందుతున్నాయని గుర్తు చేశారు. ఎన్నో ఏళ్లుగా కలలుగంటున్న బహుజన రాజ్యాధికారం సామాజిక పరివర్తకులు కృష్ణ మాదిగతోనే సాధ్యమవుతుందని అందుకు మాల సోదరులతో పాటు దళితులు,బీసీలు కలిసి రావాలని మంద కుమార్ మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్,చుంచు రాజేందర్ పుట్ట రవి మాదిగ గద్దల సుకుమార్ పొన్నాల సురేందర్,మంద సంపత్ మంద మల్లేశం సింగారపు రవి ప్రసాద్ మంద వీరస్వామి అంకేశ్వరపు రామచంద్రరావు గాండ్ల స్రవంతి మేకల అనిత బొర్ర సంపూర్ణ కూనమల్ల అనిత తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల దిక్సూచి అంబేద్కర్

- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని
- సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి



**కొత్తగూడెం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని,దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు.నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం,పోస్టాఫీసు సెంటర్,బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్రపటాలకు,విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు.రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని,సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబేద్కర్ దిక్సూచి అని,ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదులు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు,గిరిజనులు, బలహీన వర్గాలు,మైనార్టీలు,స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని,ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్.కె.ఫహీమ్, ధనలక్ష్మి, కె.రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టోఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి.సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు,జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్,ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి.ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు కృషి

## మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి



**బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారతరత్న డా బీఆర్ అంబేద్కర్ విజ్ఞాన ఖని అని మహేశ్వరం ఏసిపి లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు. బాలాపూర్ గ్రామం బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాలాపూర్ లో 134 అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో సిఐ సుధాకర్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం తరఫున ఎమ్మార్పీఎస్ తొలిదశ ఉద్యమకారులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. అనంతరం పాల్గొన్న నాయకు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, త్యాగాన్ని మర్చిపోకూడదని తెలిపారు. దేశ మొదటి న్యాయ మంత్రిగా పురుషులతో పాటు మహిళలందరికీ కూడా సమాన హక్కులు కల్పించిన మహనీయుడనీ ఆయన సేవలను కొనియాడారు. అంబేద్కర్ చూపిన బాటలో నడుస్తూ అనే ఆశయాలను నెరవేర్చే దిశగా పనిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేఆర్ సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు బాలాపూర్ గ్రామ యువకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం బిజేఆర్ సంఘం ఆధ్వర్యంలో బాలాపూర్ నుండి శివాజీ చౌక్ బడంగ్పేట్ బాలాపూర్ క్రాస్ రోడ్ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్ళి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ చిగురింత పారిజాత, మాజీ కార్పొరేటర్ ప్రభాకర్ రెడ్డి నాయకులు వంగవీటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, రఘునందన్ చారి, కోలన్ శంకర్ రెడ్డి, ఎర్ర జైహింద్, చిగురింత పెద్ద నరసింహారెడ్డి కొప్పుల రాజు, గడ్డం వెంకటేష్, బాల్ లింగని జంగయ్య, తిమ్మానగిరి శ్రీరాములు బొర్రా రవి, అధ్యక్షులు నరసింగరావు మాజీ అధ్యక్షులు పగడాల ఉమేష్, ఇబ్రామ్ గిరి, నర్సింగరావు, నీరుడు నాగేష్, గడ్డం రవి, గుండె నాగార్జున, జంగయ్య, క్యారెగారి శ్రీధర్, తిమ్మని రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన కేసీఆర్: సబిత



**బాలాపూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ప్రపంచంలో అతిపెద్ద 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ది అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ చౌరస్తాలో డా బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపుదిద్దిన మహనీయులనీ, వారి పేరు చిరస్థాయిగా నిలిచేందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్‌కు బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గేట్లు మూసి ప్రజలకు దర్శనాన్ని నిరాకరించిందని, నిన్న ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నేతలు ప్రశ్నించగానే గేట్లు తెరిచారని ఇది అత్యంత దురదృష్టకరం అని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే దిశగా పనిచేయాలని, బాబాసాహెబ్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బడంగ్పేట్ బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సిద్దాల బీరప్ప, అర్కల భూపాల్ రెడ్డి, అనిల్ యాదవ్, నాయకులు దీప్లాల్ చౌహాన్, మదారి రమేష్, విజయ్, జోజి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్, మాజీ ఎంపీటీసీ విజయలక్ష్మి పలువురు నాయకులు మహిళ తదితరులు పాల్గొన్నారు.

# జల్పల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**పహాడీషరీఫ్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** సామాజిక సమానత్వం, విద్యా హక్కు, మానవ హక్కుల సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జల్పల్లి గ్రామంలో నిర్వహించిన డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని సిద్ధార్థ యువజన సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు వై నరసింహ, గద్దల రవీందర్, బుదుమాల యాదగిరి, రామారావు, యాదగిరి, మహేందర్, దానయ్య, కృష్ణ, అఫ్జల్, శివకుమార్, దేవేందర్, సురేందర్రై, దర్శన్, గొరిగే మల్లేష్, కుమార్, శ్రీనాథ్, బాలకృష్ణ, వినోద్, మధు, కుమార్ ,సురేందర్, మహేష్, యాదగిరి వెంకటేష్, సన్నీ, మహిళలు కాంత, మున్సిపల్ కార్మికులు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళు లర్పించిన మాజీ ఎంపీ విహెచ్



**అంబర్ పేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** దేశ ప్రజల మధ్య పేద ధనిక, కులమత విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కుల కొరకు అలుపెరుగని కృషి చేసిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని మాజీ ఎంపీ.వి.హనుమంతరావు కొనియాడారు. బాగ్ అంబర్ పేట్ అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరమణ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విహెచ్ ముఖ్యఅతిథిగా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కోటం అనిల్ కుమార్, సభ్యులు ఆర్.బాలరాజు, కుంకుమ నరేందర్, కుంకుమ శివకుమార్, కూరల కిషన్, శ్రీనివాస్ రావు, ప్రదీప్,ఎస్.సతీష్, విజయ్,కుంకుమ శ్రీకాంత్ నిమ్మగడ్డ శ్రవణ్ కుమార్ సుంకం మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు




**వలిగొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** వలిగొండ పట్టణ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో మండల శాఖ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించినటువంటి రాజ్యాంగం ఫలితంగానే ఈరోజు దేశంలో గాని వివిధ రాష్ట్రాల్లో గాని అణగారిన వర్గాల వారు రాజ్యాధికారాన్ని చేపట్టడం జరుగుతుందని, అందుకు అనుగుణంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బందా రపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, దయ్యాల వెంకటేశం, ఫోలు నాగయ్య , గంగాధర్ దయాకర్,ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, బుంగమట్ల మహేష్, మాటూరీ పెద్ద కిట్టు, ఎర్రబోలు జంగయ్య, కీర్తి వెంకటేశం, కట్ట బిక్షం తదితర కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# పిఎంసి పరిధిలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**మేడిపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పి ఎం సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పూలమాలలతో నివాళు లర్పిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ భారతదేశాన్ని సామాజిక సమానత్వం వైపు నడిపించిన ప్రబుద్ధ తాత్వికుడు. ఆయన నిస్వార్థ పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం. ఈ రోజు ఆయన ఆశయాలను, భావ జాలాన్ని యువతలోకి తీసుకెళ్లడం అవసరం. అంబేద్కర్ కలలు కన్న సమాజ నిర్మాణమే నిజమైన నివాళి అన్న తుంగతుర్తి రవి.



**పిఎంసి మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.**

*-మేడిపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### హాజరైన పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి



**మేడిపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీకార్యాలయలో ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పర్యటించి వారివారి రాజ్యాంగాలను పరిశోధించి ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మనకు అందించారన్నారు. దళితులకు రిజర్వేషన్ కల్పన వంటి విప్లవాత్మక అంశాన్ని రాజ్యాంగంలో పొందుపరిచారు. ఇది కేవలం సమాజంలో ఉన్న అసమానతలను దూరం చేయడానికి అని ఆయన చెప్పుకొచ్చారు. అనగారిన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిన నాడే అంబేద్కర్ కల సాకారమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్, నిర్మల, ప్రభు, బాలరాజు, యాసారం శ్రీనివాస్, గడీల జగన్ రెడ్డి, జిలాని పాషా, మల్లం వెంకటేష్ గౌడ్, అశోక్, సతీష్, కిరణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది విశిష్టసేవ పురస్కారాల ప్రదానం



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శ్రీ విశ్వవాసునామ సంవత్సర ఉగాది వేడుకలు ఉగాది ఆదర్శ దంపతుల పురస్కారాలు, ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను యునెస్కో క్లబ్ ఆఫ్ గుంటూర్ ఆధ్వర్యంలో రామనాదం పరమేశ్వరరావు అధ్యక్షతన అబిడ్స్ గన్ ఫౌండ్రీలోని ఎస్.బి.ఐ బిల్డింగ్ లోని మీటింగ్ హాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ మధ్యప్రదేశ్, పరికిపండ్ల నరహరి ముఖ్య అతిథిగా విచ్చేసి ఉగాది విశిష్ట పురస్కారం-25ను వికాస్ భారతి చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ కె.రాజగోపాల్ రెడ్డిని సన్మానించి అందజేశారు. భారత యూనిస్కో క్లబ్ జాతీయ ప్రధాన కార్యదర్శి యోగేష్ కుల శ్రేష్ట, భారత శరీర అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామాలక్ష్మి, టీసీసీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ అతిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఓయూ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ డా.ఆనంద్ వందన సమర్పణ చేశారు. సూర్య రాంగోపాల్ రెడ్డిని ఆరెకటిక సంఘం నాయకుడు సూర్య వంశీ ఘనంగా సన్మానించారు.

# నాచారంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**నాచారం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నాచారం డివిజన్లో ఘనంగా నిర్వహించారు. రాఘవేంద్ర నగర్, బాబా నగర్, నాచారం వార్డ్ కార్యాలయం వద్ద అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ముఖ్య అతిథులుగా రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ 1950 సంవత్సరము హిందూ బిల్లు ప్రకారంగా మహిళలకు సమాన హక్కు ఆస్తిలో సమాన వాటా ఉండాలని వారు పోరాటం చేశారని ప్రతి ఒక్కరికి న్యాయం కలిగేలా మహిళల కోసం ప్రధానంగా ఓటు హక్కు ఇతర అంశాలపై పోరాటం చేసిన గొప్ప నాయకుడని రాజ్యాంగ నిర్మాత ఒక కులానికి చెందినవాడు కాదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో మేడల మల్లికార్జున్, దళిత సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, దేవులపల్లి యాదగిరి, సంజన, మురళి, రాంబాబు, డాక్టర్ రమేష్, దళిత జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, బి సి సంఘాల జేఏసీ రాజ బాబు, ఎమ్మార్పీఎస్ అంజి,నల్ల బాబు, పొన్నాల రాజు, పొన్నాల మూర్తి, కుంతి రమేష్, బొజ్జ యాదగిరి, దోమ శ్రీనివాస్, మల్లేష్, వెంకటేష్, పల్లెర్ల నరేష్, ఆశు, రఫిక్ తదిరులు పాల్గొన్నారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రముఖ వైద్యులు చింతోజు రాజారామ్ ఘన నివాళులు అర్పించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా బాగా చదివి సమ సమాజం వైపు అడుగులు వేస్తూ ఉన్నత స్థాయికి చేరినప్పుడే అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం అవుతుందని,అంబేద్కర్ జీవితాన్ని కళ్లకు కట్టినట్లు సభ ద్వారా డాక్టర్ రాజారామ్ ప్రసంగించారు.

*-ముస్తాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

## ఐద్వా ఆధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులు



**మల్కాజిగిరి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఐద్వా మల్కాజిగిరి మండల కార్యదర్శి పి.మంగ ఆధ్వర్యం లో మౌలాలి డివిజన్ పిఎన్ ఆర్ కాలనీలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సంద ర్భంగా ఆమె అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలవేసిఘనంగానివాళులర్పించారు.అనంతరం మంగ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ యాదిలో మహిళా హక్కుల పరిరక్షణ యాత్ర ఏప్రిల్ 14 నుండి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సు జాత బయలు దేరిందన్నారు. ప్రజాసంఘాల నాయకులు సామాజిక సంఘాల నాయకులు తమ మద్దతు తెలియ జేయాలని కోరారు. అంబేద్కర్ అనేక చట్టాలు ఉండాలని, మహిళలకు సమాన హక్కులు, ఓటు హక్కు, చదువు కోసం హక్కులు కల్పించాలని ఆ రోజుల్లోనే పార్లమెంటులో బిల్లు ఆమోదం పెట్టిన మొట్టమొదటి వ్యక్తి మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి,షాహిన్,నరసమ్మ, దేవమ్మ, రాధమ్మ, పద్మ, లక్ష్మి పున్నమ్మ, ఉమా, సుకన్య, రేణుక, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చింతూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించిన న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135వ జయంతి జరిపారు. డాక్టర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని భారత ప్రభుత్వం ఏప్రిల్ 14ని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించిందని తెలిపారు. సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ కింద స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అయిన డాక్టర్ అంబేద్కర్ ఫౌండేషన్, డాక్టర్ అంబేద్కర్ సందేశం, సిద్ధాంతాలను వ్యాప్తి చేయడానికి కృషి చేస్తుందని హాస్పిటల్ పర్యవేక్షణధికారి డా.కోటిరెడ్డి తెలిపారు. అలానే హాస్పిటల్ ఆవరణలో అంబేద్కర్ ఫోటోకి సూపరింటెండెంట్, డాక్టర్స్, సిబ్బంది సహా పుష్పాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఎం.వి.కోటిరెడ్డి, డాక్టర్స్, శానిటేషన్ వర్కర్స్, సెక్యూరిటీ, ఎస్ ఎన్ సి యూ సిబ్బంది, డయాలసిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బనగాన పల్లెలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బనగానపల్లె నియోజకవర్గ వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి, నాయకులు కార్యకర్తలు కలిసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇంకా మండలంలోని కోటపాడు గ్రామంలో టిడిపి నాయకుడు మూల శివారెడ్డి , పెట్టికోట గ్రామంలో టిడిపి నాయకులు గొంగటి హుసేన్ రెడ్డి, యాతం సత్యనారాయణరెడ్డి పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డి కలిసి సచివాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, గూడూరు నాగార్జున రెడ్డి, టైలర్ రాముడు, మందా విజయ్, దస్తగిరి, శివ నారాయణ, రామ్మోహన్, సుధాకర్, నాగన్న జీవయ్య తదితరులు పాల్గొన్నారు.



భాగ్యనగరంలో లక్షలాది మందితో హనుమాన్ విజయ యాత్ర ప్రశాంతంగా జరగడం పట్ల రాష్ట్ర బజరంగ్ దళ్ మాజీ కన్వీనర్ యామన్ సింగ్ నగర ప్రజలు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హిందూ భక్తులందరికీ యువకులు మహిళలకు, భక్తులకు ప్రసాదము నీళ్లు తరువాత మజ్జిగ భోజన వ్యవస్థ ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.

*-హైదరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):*

# అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

- కేంద్రం కుట్రను తిప్పికొడదాం
- రాజ్యాంగ నిర్మాత జయంతి వేడుకల్లో

ఖమ్మం ఎంపీ రామ సహాయం



**ఖమ్మం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న రాజ్యాంగాన్ని పరిరక్షించుకుందామని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రి అయిన అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, జిల్లా పరిషత్ సెంటర్ లో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా అంజలి ఘటించారు.ఆయా కార్యక్రమాల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు, రాజ్యాంగ పరిరక్షణకు కేవలం కాంగ్రెస్సే కృషి చేస్తోంది. బీజేపీ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాతను కించపరిచారు.రాజ్యసభలో కేంద్ర హోం శాఖ మంత్రి చిన్నచూపుతో వ్యవహరించారు. ఇంకా ఎన్ని ఆర్టికళ్లు మారుస్తారు..? ఇప్పటికే ఆర్టికల్ 83, 85, 172, 174 మార్చారు. ఆర్టికల్ 356 కూడా మార్చేసి పూర్తిగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు.గొప్ప ప్రజాస్వామ్యం,గణతంత్ర, లౌకిక రాజ్యంగా మన దేశం వికసించడంలో అంబేద్కర్ కృషి ఎనలేనిది. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు.. రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షణలో ముమ్మరంగా పోరాడుదాం. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పుచ్చకాయల వీరభద్రరావు, శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల నరేందర్, రాపర్తి శరత్, చామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవి ప్రసన్న, టీపీసీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమాన్ భాయ్, అనుబంధ సంఘాల బాధ్యులు హారికా నాయుడు, సయ్యద్ మహమ్మద్ హుస్సేన్, సయ్యద్ గౌస్,, నాయకులు ప్రతిభా రెడ్డి, చంద్రిక, ఆళ్ల రామకృష్ణారెడ్డి, భోజెడ్ల రామ్మోహన్, బొబ్బారి నరేందర్, మాజీద్, రమాదేవి, ఉమర్, అవాజ్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు వ్యాసరచన ఉపన్యాస పోటీలు

## నెహ్రూ యువక కేంద్రం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సంబరాలు



**ధర్మపురి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నెహ్రూ యువ కేంద్రం పెద్దపెల్లి జిల్లా,యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని యువశక్తి యూత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యువకులకు వ్యాసరచన పోటీలు,ఉపన్యాస పోటీలు నిర్వహించి గెలిచిన యువతకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులు పత్తిపాక గ్రామ కార్యదర్శి కిరణ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీంరావ్ రాంజీ అంబేద్కర్ (డా.బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడు) (1891 ఏప్రిల్ 14 – 1956 డిసెంబరు 6) ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త,రాజకీయ నేత, సంఘ సంస్కర్త,అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడన్నారు. అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి,రాజ్యాంగ శిల్పి అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల అడుగుజాడల్లో యువత నడవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషవేణి మహేష్,ఉపాధ్యక్షులు ధీరాజ్, రిషి,కార్యదర్శులు త్రినేష్,రాకేష్,ఇర్ఫాన్ చిరు, అభిషేక్ యువజన సంఘాల నాయకులు నరేష్, సాయికుమార్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ బొల్లారంలో చలివేంద్రం ప్రారంభం




**మేడ్చల్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం రాజ బొల్లారం గ్రామపంచాయతీలో బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున మెడిసిటీ చౌరస్తా దగ్గర మాజీ ఎంపీటీసీ మాలోత్ అంకిత రవి నాయక్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలోత్ రవి నాయక్ మాట్లాడుతూ మెడిసిటి హాస్పటల్ వెళ్లే పాదాచారులకు, వాహనదారులకు,ఘనపూర్, రాజ బొల్లారం గ్రామ ప్రజలకు మేడ్చల్ నుండి మజీద్పూర్ వెళ్లే వాహనదారులకు అందరికీ ఈ వేసవికాలంలో చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి సంవత్సరము మెడిసిటీ చౌరస్తా దగ్గర, శ్రీ శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి గుట్ట దగ్గర పెట్టడం జరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పాదచారులు రవి నాయక్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దేశం నారాయణ గౌడ్, మాజీ వార్డ్ నంబర్లు వెంకటేష్ గౌడ్, కురాకుల శ్రీనివాస్,పిల్లి లక్ష్మీనారాయణ, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్, గ్రామ అధ్యక్షుడు కూరాకుల మహేష్, మండల యూత్ ఉపాధ్యక్షుడు వెంకట్, దుద్దు బిక్షపతి,దుద్దు వెంకటేష్, రాము,రవి, సుబ్రహ్మణ్యం, సాయికుమార్,రాజేష్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**చింతూరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా చరిత్ర విభాగం అధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 వ జయంతి వేడుక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రత్న మాణిక్యం, ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సామాజిక సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం సాధించడానికి జ్యోతీ రావ్ పూలే మహనీయుడుని ఆదర్శంగా భావించి సమ సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ యం.శేఖర్ మాట్లాడుతూ జ్యోతి రావ్ పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వంటి మహా నియులు కృషి ఫలితంగా ప్రస్తుత సమాజంలో కుల, మత, జాతి వివక్షత లేకుండా ప్రజలందరు కలిసి మెలిసి సహ జీవనం సాగిస్తున్నారన్నారు. రాజనీతి శాస్త్ర విభాగధిపతి యస్. అప్పన్నమ్మ మాట్లాడుతూ భారత దేశానికి రాజ్యాంగము తయారు చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దక్కుతుందని వారి కృషి ఫలితంగానే చక్కని పరిపాలన జరుగుతుందని తెలిపారు.చరిత్ర విభాగాధిపతి బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ దళిత బహుజన ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహనీయుడని తెలిపారు. కంప్యూటర్ విభాగాధిపతి యన్.రమేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భారత దేశంలో అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన గొప్ప మానవతావాది అని తెలిపారు. ఈకార్యక్రమంలోఅధ్యాపకులు డాక్టర్.వై.పద్మ, జి.వెంకటరావు, కె.శ్రీదేవి, కె.శ్రీలక్ష్మి, కె.శకుంతల, కె.శైలజ,జి.హారతి,నాగ రామ్మోహన్ రావు.యస్.రాజబాబు, జి.సాయి కుమార్, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** ఇల్లందులో వివిధ పార్టీల ఆధ్వర్యంలో వేరువేరుగా డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్134 జయంతిని ఘనంగా నిర్వహించారు. వివిధ కుల సంఘాలతో పాటు జర్నలిస్టుల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు, బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన కృషి మరువ రానిదని తెలిపారు. రాజ్యాంగ రచనలో తన పాత్ర కీలకమైందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి తాను ఎంతో పాటు పడ్డాడని. రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల వల్లనే ఇవ్వాలా ఎమ్మెల్యేగా నిలబడడం జరిగిందన్నారు. మారుమూల ఏజెన్సీ గ్రామాలలో సైతం నిరుపేదలకు మంచి అవకాశాలు కల్పించిన అంబేద్కర్ చిరస్మరణీయుడు అని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్క సామాజిక వర్గానికే కాకుండా అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని అన్నారు. అందుకే ప్రతి సామాజిక వర్గం ఆయన జయంతిని ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, దొడ్డ డానియల్, చల్లా శ్రీనివాస్, సుదర్శన్ కోరి, జాఫర్, మేకల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కు నివాళులర్పించిన బీర్ల ఐలయ్య



**ఆలేరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆలేరు పట్టణ కేంద్రంలోని వేణు కాంప్లెక్స్ చౌరస్తా దగ్గర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి దాత భారతదేశానికి రాజ్యాంగాన్ని తీసుకొచ్చిన ఘనత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని అన్ని కులాలు అన్నదమ్ముల్లాగా మమేకంగా మెదులుకోవాలని బీర్ల ఐలయ్య అన్నాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాలమూరు సంధ్యారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. ఎం ఎజాస్ టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫోర్నోజు వెంకటేశ్వరరావు రాష్ట్ర ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీలం వెంకట్ స్వామి మాజీ జడ్పిటిసి నీలం పద్మ జాలపు, వనజరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చింతలపాని శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆర్ఎస్ ప్రశాంత్ గౌడ్, బీజని,భాస్కర్, బాదురుపేట మాజీ సర్పంచ్ కూళ్ల,నర్సింహులు తుంగ కుమార్ ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మద్ది శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు బరిగ శ్రీనివాస్, ఓ బి సి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వల్లపు ఉప్పలయ్య, బుగ్గ నవీన్, సైదాపురం సురేష్ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వెంకటేష్, కాసుల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘాల నివాళి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని తెలంగాణ మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గొర్రెల నగేషప్ప, తిప్పర్తి అచ్యుత్, ఏచూరి యాదయ్య, నారాయణ స్వామి నాయక్, తాండ్ర బిక్షపతిగౌడ్, కొమ్ము పరమేష్,వేణు, జితేందర్ దేవేందర్, మల్లయ్య పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ స్ఫూర్తితో వైద్య సేవలు అందించాలి

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్



**హైదరాబాద్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** సేవా భావంతో వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావు ఫ్ వెల్లడించారు. నగరంలోని అమీర్ పేట్ పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రావుఫ్, ఆర్. ఎం. ఓ డాక్టర్ వినాయక్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని అభివర్ణించారు. రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుమలకుంటలో అంబేద్కర్ జయంతి వేడుకలు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అశ్వారావుపేట మండలం, తిరుమలకుంట పంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవటం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఆయన ఒక జాతికి చెందిన వ్యక్తి కాదని అన్ని వర్గాల ఆరాధ్య దైవమన్నరు. వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే మనం రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దెల రాము, కొత్తపల్లి సీతారాములు, గొల్లమండల పవన్ కళ్యాణ్, మోటూరి రమేష్, ములకలపల్లి కిషోర్,పల్లెల రామలక్ష్మయ్య, జుజ్జూరి వెంకన్నబాబు, పరికిలా రాంబాబు, సంకా పూర్ణం, కోర్స నాగులు, పొట్టా వెంకన్న, పానుగంటి శ్రీను, బుర్ర బాబు, గద్దం యేసు, తలగాని చిట్టిబాబు, కొనాకళ్ళ లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మానవాళికి ఆదర్శంగా అంబేద్కర్ సేవలు

మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయ మని మౌలాలి కార్పొరేటర్ సునీత యాదవ్ అన్నారు. అంబేద్కర్ 134 జన్మదిన వేడుక సందర్భంగా మౌలాలి కమాన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, మల్కాజిగిరి సీనియర్ నాయకుడు చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి మైనార్టీ సంక్షేమ నాయకుడు కుద్దుస్, నాయకుడు లింగారావు, నటరాజ్, ఎస్సీ మోర్చా నాయకుడు అనిల్, సాయి, చింతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి, పంగ ప్రణయ్, మొహమ్మద్ మజర్, నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.
– పీర్జాదిగూడ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):

## లక్ష్మీ నరసింహా స్వామి గుడికి రోప్ వే

### ఫలించిన ఎమ్మెల్యే బత్తుల కృషి



**కోరుకొండ, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రాజనగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం లోగల ఏంతో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ దేవాలయం కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం వద్ద ఎన్నో దశాబ్దాల భక్తుల కల సాకారం కాబోతుంది. ఆలయ క్రింద ప్రాంతం నుండి శిఖరాగ్రంలో ఉన్న స్వామివారిని దర్శించుకొనుటకు మార్గమధ్యంలో భక్తులు పడుతున్న పలు ఇబ్బందులను గుర్తించిన శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఎన్నికలకు ముందు భక్తులకు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన వెంటనే ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ ఆలయం వద్ద రోప్ వే ఏర్పాటు చేయుటకు రాష్ట్రం ద్వారా కేంద్రానికి పంపిన ప్రతిపాదనను కేంద్రం ఆమోదించడం ఈ ప్రాంత ప్రజలకు, భక్తులకు శుభవార్త. కేంద్రం, రాష్ట్రం పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసే క్రమంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ పుణ్యక్షేత్రానికి మహర్దశ సిద్ధించాలనే మహా సంకల్పంతో 0.25 కిలోమీటర్ల మేర ఆలయం కింద భాగం నుండి ఆలయం శిఖరాగ్రం వరకు రోప్ వే ఏర్పాటు చేయడానికి కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి డిపిఆర్ తయారీలో కన్సల్టెన్సీ సేవ కోసం నేషనల్ హైవే లాజిస్టిక్ మేనేజ్మెంట్ టెండర్లను త్వరలో ఆహ్వానించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ (ఏపీటీడిసి). ఇచ్చిన హామీ మేరకు ఈ విధంగా రాజానగరం నియోజకవర్గంలోని అన్ని అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన వేగవంతంగా అభివృద్ధి చేస్తున్న శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పనితీరుకు, ప్రణాళికలకు ప్రజల నుండి పెద్ద ఎత్తున ప్రశంసలు లభిస్తున్నాయి.

## అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన డాక్టర్ కొరడాల


**శేర్లింగంపల్లి, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పలు డివిజన్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్. డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి నగర్ ,వివేకానంద నగర్ డివిజన్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లలోని పలు అంబేద్కర్ విగ్రహాలను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ అంబేద్కర్ మార్గంలో అభివృద్ధి చేసుకొని అన్ని వర్గాల ప్రజలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్య ప్రత్యేక ఆహ్వానితులుగా లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్, పలువురు రాష్ట్ర జిల్లా నాయకులు, బీజేపీ డివిజన్ అధ్యక్షులు బాలు యాదవ్, ఎత్తరి రమేష్, నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పక్షాన ప్రశ్నిస్తే జైలుకు పంపిస్తారా

### బాబూజీ ఉత్సవాలకు హాజరైన మాజీ మంత్రి సత్యవతి

**మద్దూర్, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** కొడంగల్ ప్రజలు నియోజక వర్గం ఎమ్మెల్యే సీఎం ఐతే తమ జీవితాలు మార్పు చెందుతాయని, తమకు మేలు జరుగుతందని కాంగ్రెస్ కు ఓట్లేసి సీఎం రేవంత్ రెడ్డిని గెలిపించి సీఎం చేసింద్రని నియోజక వర్గాన్నే మార్చుతాడు అనుకుంటే గిరిజన బీదలను తీసుకెళ్ళి జెయిలులో పెట్టారని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ సీఎం ను ఎద్దేవా చేశారు. నారాయణ పేట జిల్లా కొత్తపల్లి మండలంలోని తిమ్మారెడ్డి పల్లిలో కొనసాగుతున్న గిరిజనుల ఆరాధ్య దైవం బావోజి ఉత్సవాలకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో కలిపి ఆమె దర్శంచుకున్నారు. ఓ ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం అయ్యిందిని కేసీఆర్ సారధ్యంలో గిరిజనులకు ఎన్నో పథకాలు అమలు చేశారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు నియోజక వర్గానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అడిగిన వెంటనే బావోజి ఆలయ అభివృద్ధికి రూ.కోటి ని వెంటనే మంజూరు చేశామని అదనంగా టాయ్‌లెట్లకు రూ.50 లక్షలను అందజేశామని తెలిపారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు కొడంగల్ నియోజక వర్గానికి రోడ్ల అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు ,ఒక బంజారా భవన్, ఒక గురకుల స్కూల్ కట్టించామని తెలిపారు. గతంలో గిరిజనులను పట్టించుకోలేదని ఇదంత కొడంగల్ ను కేటీఆర్ దత్తత తీసుకోవడం వల్లే సాధ్యమైందని తెలిపారు. కొడంగల్ ప్రజలు నియోజక వర్గం ఎమ్మెల్యే సీఎం ఐతే తమ జీవితాలు మార్పు చెందుతావని, మేలు జరుగుతందని కాంగ్రెస్ కు ఓట్లేశారని మార్పు అంటే పేద వాడితో గుంజుకొని పెద్దోడి చేతులో పెట్టడమా, గిరిజనుల తండ్రులు, కొడుకులను జెయిలులో పట్టడమా మహిళలను డిల్లీ బాట పట్టంచడమా, గిరిజనులతో వారి వార సత్వ భూములకు అండగా ఉంటానని



సాధారణంగా ఫోన్ లో మాట్లాడిన పట్నం నరేందర్ రెడ్డిని జెయిలుకు పంపడమా, మార్పంటే తెలంగాణ తల్లి విగ్రహం పెట్టడమా, కేసీఆర్ ఇచ్చే బతుకమ్మ చీరలను తీసేయడమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సలీం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వీరారెడ్డి, కొత్తపల్లి మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్షులు వంచర్ల గోపాల్, నెల్లి రాములు, ఉమ్మడి మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పదేళ్ల పాలన

### అంబేద్కర్‌కు నామ,సండ్ర, కందాళ నివాళులు

**ఖమ్మం, ఏప్రిల్ 14(నిఘా న్యూస్):** అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభాపక్ష నేత,ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, జడ్పీ సెంటర్, నాయుడు పేటలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,కొండబాల కోటేశ్వరరావులతో కలిసి నామ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ, అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కొత్తగా నిర్మించిన సచివాలయానికి బీ.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టడంతో పాటుగా 125 అడుగులతో ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలను బిఆర్ఎస్ ప్రభుత్వ పదేండ్ల పాలనలో కేసీఆర్ నిజం చేసి చూపించారని అంబేద్కర్ స్ఫూర్తితో రైతులకు రైతుబంధు సహా దళిత, బీసీ,ఎస్టీ మైనారిటీ వర్గాలకు పలు పథకాలను అందించడం జరిగిందని తెలిపారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత దేశంలో మొట్ట మొదటిసారిగా దళితబంధు వంటి పలు విప్లవాత్మక పథకాలను అమలులోకి తెచ్చి దళిత వర్గాలను ప్రగతిపథంలో నడిపించేందుకు చేసిన కృషి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో మరెక్కడాలేని విధంగా అత్యధిక సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో దళిత బహుజన బిడ్డలకు ఉచిత విద్యను అందించి వారిని విద్యాధికులను చేసి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో



విద్యా ఉపాధి రంగంలో ముందంజలో ఉండేటట్లు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని కేసీఆర్ ఆదేశాల మేరకు 17వ లోక్ సభలో మాట్లాడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్,ముదిగొండ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ వర ప్రసాద్,సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు,తాళ్లూరి జీవన్, ముత్యాల వెంకటప్పారావు,తోట రామారావు,మోరంపూడి ప్రసాద్ రావు, బంక మల్లయ్య,కోటి అనంత రాములు,మొరం పాపారావు,మొండితోక జయకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, జర్పుల లక్ష్మణ్ నాయక్, మద్దెల విజయ్, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, కోడిరెక్క ఉమాశంకర్, బురాన్, నెమలికొండ వంశీ , నాయకులు మేకల ఉదయ్, పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, కృష్ణ రావు, జమీల్, షారుక్, పేరం వెంకటేశ్వర్లు, ఎస్.కే పాషా, అక్కినేపల్లి వెంకన్న, మట్ట వెంకటేశ్వరరావు, శీలం రవికుమార్, నారపాటి రమేష్, వెంపటి ఉపేందర్, గడ్డి కొప్పుల నాగరాజు, చుంచు నారాయణ, బానోత్ వీరన్న తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేల కూలిన సీతారామ ప్రాజెక్టు కాలువ పిల్లర్

- వానకాలం రాకముందే పిల్లర్ ను పునర్ నిర్మించాలి
- నాసిరకం నిర్మాణంతో కోట్లు మింగిన కాంట్రాక్టర్లు
- మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం

**అశ్వారావుపేట, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట నియోజవర్గం ములకలపల్లి సీతారామ ప్రాజెక్ట్ కాలువలో నిర్మించిన వంతెన పిల్లర్ కృంగి, కూలిపోవడానికి అధికారుల నిర్లక్ష్యం,వంతెన నిర్మాణానికి సంబంధించిన కాంట్రాక్ట్, గుత్తేదారుల నాసిరకం పనికి నిదర్శనం అని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం అన్నారు. సోమవారం నాడు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ బృందం సీతారామ ప్రాజెక్ట్ కాలువ లో నిర్మించిన వంతెన కు క్రుంగి కూలిన పిల్లర్ ను పరిశీలించడం జరిగింది. పరిశీలించి ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్ట్ కాలువ ములకలపల్లి మండల పరిధిలో పూసుకుంట నుండి కమలాపురం పంప్ హౌస్ వైపుగా ప్రవహించేందుకు నిర్మించిన కాలువ పాల్వంచ, ములకలపల్లి ప్రధాన రహదారి మార్గం మధ్య సీతారామ ప్రాజెక్ట్ కాలవకు బయట నుండి వచ్చే వరద నీరు కాలువలో పడకుండా వంతెన నిర్మించి వంతెన నుండి వరద నీటిని బయటకు ప్రవహింప చేయటం కోసం నిర్మించిన వంతెన పిల్లర్ క్రుంగి కూలిపోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపం కాంట్రాక్టు,గుత్తేదారుల నాసిరకమైన పనుల నిర్లక్ష్యం వలన ఏడాది కాకముందే కృంగి కూలిపోవడనికి ప్రధాన కారణమని,కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడం కోసం నాసిరకమైన మెటీరియల్ తో నిర్మించడం జరిగిందని. దీనికి సంబంధించిన అధికారులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఈ విధమైన నాసిరకం పనులు చేయడానికి కారణమని,కొన్ని కోట్ల రూపాయలు గంగలో కలిసిపోయినాయని మండిపడ్డారు. నాసిరకం సిమెంటు ఇసుకతో



భూమి క్రింద బేస్మెంట్ సరైన స్థితిలో నిర్మించక పోవడం వల్లే పిల్లర్ కృంగి పోవడానికి ప్రధాన కారణమని భూమికి కనీసం ఐదు మీటర్లు బేస్మెంట్ తో పిల్లర్ నిర్మించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేదే కాదని పిల్లర్ కుంగి పోవడానికి ప్రధాన కారణం సంబంధిత అధికారులు,కాంట్రాక్టు గుత్తేదారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని మండిపడ్డారు. సీతారామ కాలువపై నిర్మించిన వంతెనను వానాకాలం రాకముందే మరల పునర్దించకపోతే వంతెన కూలిపోయే ప్రమాదం ఉందని,వెంటనే యుద్ధ ప్రతిపదికన సంబంధిత అధికారులు కాంట్రాక్టర్లు పునర్నిర్మించాలని అధికారులను డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూప భాస్కర్ జిల్లా కమిటీ సభ్యులు కల్లూరు కిషోర్, మాస్ లైన్ పార్టీ ములకలపల్లి,అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండల కార్యదర్శి కొర్సా రామకృష్ణ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఫోటోగ్రాఫర్ మృతి

### అదుపు తప్పి పల్టీ కొట్టిన కారు

### భైంసా పార్డీ (బి) బైపాస్ రోడ్డు మార్గంలో ఘటన



**లోకేశ్వరం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా పట్టణ పార్డీ (బి)బైపాస్ రోడ్డు మార్గంలో సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నిర్మల్ పట్టణంలోని బుధవార్ పేట్ కాలనీ పరిదిలోని యువ ఫోటోగ్రాఫర్ మృతి చెందగా, ఇదే ప్రాంతానికి చెందిన మరో యువకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. నిర్మల్ పట్టణానికి చెందిన యువ ఫోటోగ్రాఫర్ ఎం. సుమన్ (30) ఆదివారం భైంసాలో తమ సమీప బందువుల ఇంట్లో శుభకార్యక్రమం కోసం గాను వచ్చాడు. వేడుకలన్నీ ముగిసిన అనంతరం సోమవారం సాయంత్రం తన కారులో సమీప బందువు సృజన్ అనే యువకుడితో కలిసి భైంసా పార్డి(బి) బైపాస్ రోడ్డు మార్గం మీదుగా నిర్మల్‌కు తిరుగు ప్రయాణంలో ప్రమాదం బారిన పడ్డారు. ఇక్కడి నుంచి బయలు దేరిన 10 నిమిషాల కాల వ్యవధిలోనే వీరు ప్రయాణిస్తున్న కారు బైపాస్ రోడ్డు మార్గంలో అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ఘటనలో యువ ఫోటో గ్రాఫర్ సుమన్ ఘటన స్థలిలోనే మృత్యువాతపడగా, ఇదే కారులో ప్రయాణిస్తున్న మరో యువకుడు సృజన్ తీవ్ర గాయాల పాలయ్యాడు. క్షతగాత్రుడిని స్థానికంగా ప్రథమ చికిత్స నుంచి మెరుగైన చికిత్సల కోసం నిర్మల్ కు తరలించారు. ఘటన స్థలిలో భైంసా టౌన్ సీఐ గోపినాథ్ ప్రమాద ఘటనపై విచారణ చేపట్టారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని పోస్టుమార్టం గదిలోనున్న సుమన్ మృతదేహన్ని చూసి కుటుంబీకులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. శుభకార్యానికి వచ్చి మృత్యువాత పడటంతో ఇక్కడి బందువులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతునికి భార్యతో పాటు ఐదు సంవత్సరాలలోపు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

**భైంసా ఫోటోగ్రాఫర్స్ సంతాపం..**

ఫోటో గ్రాఫర్ సుమన్ మృతి పట్ల భైంసా పట్టణ ఫోటోగ్రాఫర్స్ సంతావం తెలిపారు. ఫోటోగ్రాఫర్స్ ప్రతినిధి రమేష్ పాటిల్ ఘటన స్థలి నుంచి మృతదేహన్ని అంబులెన్స్ ద్వారా ఏరియా ఆసుపత్రికి తరలింప చేశారు. నిఖిల్, పండిత్ పాటిల్ తదితర ఫోటోగ్రాఫర్లు మృతుని కుటుంబికులకు అవసరమైన సహాయ, సహకారాలు అందించారు. సుమన్ తో తమకున్న అనుబంధాలను గుర్తుకు తెచ్చుకుంటూ పలువురు భైంసా పోటోగ్రావర్లు కంటతడి పెట్టారు. మృతదేహన్ని చూసి పెద్ద పెట్టున రోదించారు.

## త్మహత్య చేసుకోబోతున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు



**పెబ్బేరు, ఏప్రిల్14 (నిఘా న్యూస్):** ఆత్మహత్య చేసుకోబోతున్న ఓ వ్యక్తిని పెబ్బేరు పోలీసులు కాపాడారు. ఈ ఘటన సోమవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు అను వ్యక్తి కుటుంబ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆ గ్రామానికి చెందిన ఒక వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయడం జరిగింది. గ్రామస్తులు తన కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో భయాందోళనకు గురైన వారు కంభం పోలీసులను ఆశ్రయించారు. అతని సెల్ సిగ్నల్ పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో చూపడంతో వెంటనే ఎస్సై స్పందించి అక్కడికి వెళ్ళగా రంగాపురం గ్రామంలో కొంత దూరంలో ఒక వ్యవసాయ భూమిలో అతను పురుగుల మందు తాగడానికి సిద్ధంగా ఉండగా పెబ్బేరు పోలీసులు ఆయన చేతిలో ఉన్న పురుగుల మందు డబ్బా అని తీసివేసి అతని వెంటనే పోలీసు వాహనంలో పెబ్బేర్ లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. అలాగే అతనికి కౌన్సెలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. సకాలంలో స్పందించి ఒక ప్రాణాన్ని కాపాడిన ఎస్సైని, పోలీస్ సిబ్బందిని శభాష్ పోలీస్ అని ప్రజలు అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు స్వాధీనం

### పెబ్బేరు ఎస్ఐ యుగేందర్ రెడ్డి

**పెబ్బేరు, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల పరిధిలోని రంగాపురం శివారులో ఆదివారం, తెల్లవారితే సోమవారం తెల్లవారు జామున కృష్ణా నది వైపుగా వెళుతుండగా బ్రిడ్జి దగ్గరలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను రెండు జెసిబిలను పోలీసులు పట్టుకున్నారు. పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం జిల్లా టాస్క్‌ఫోర్స్ సాయంతో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్‌ను 2జెసిపిలను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. అనంతరం టిప్పర్, జెసిపిలను పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. వాల్టా చట్టాన్ని అతిక్రమించి అక్రమ ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిస్తే తమకు సమాచారం అందిస్తే దాడులు నిర్వహించి వారిపై చర్యలు చేపడతామని ఎస్ఐ అన్నారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై జెసిబి ఓనర్ కొండపేట గ్రామానికి చెందిన నరసింహ, ఆపరేటర్ సింగోటం, తిమ్మాపురం గ్రామానికి చెందిన టిప్పర్ ఓనర్ వడ్ల శంకర్ నాయుడు డ్రైవర్ బీచుపల్లి అను వ్యక్తులపై కేసు నమోదు చేసి టిప్పర్ జెసిబిలను సీజ్ చేసినట్టు ఎస్ఐ యుగంధర్ రెడ్డి తెలిపారు.

# కల్తీ కల్లు.. ఆరోగ్యానికి చిల్లు

- లోకేశ్వరంలో రెచ్చిపోతున్న కల్తీ కల్లు మాఫియా
- ఒకే లైసెన్సు, రెండు, మూడు దుకాణాలు
- నిద్ర మత్తులో ఎక్సైజ్ అధికారులు

**లోకేశ్వరం, ఏప్రిల్ 14 (నిఘా న్యూస్):** నిర్మల్ జిల్లా ముథోల్ నియోజకవర్గంలోని లోకేశ్వరం మండలలో కల్తీ కల్లు మాఫియా రెచ్చిపోతోంది. మోతాదుకు మించి రసాయనాలు కలిపి తయారు చేస్తున్న ఈ కల్లును తాగుతున్న అమాయక కూలీలు, పేదలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ఎప్పటికప్పుడు కల్లు అమ్మకాలపై తనిఖీలు నిర్వహించి పరీక్షలు నిర్వహించాల్సిన భైంసా ఎక్సైజ్ శాఖ అధికారులు వారిచ్చే ముడుపులు పుచ్చుకుని కిమ్మనడం లేదనే ఆరోపణలున్నాయి. ఫలితంగా అమాయక పేదలు ఈ కల్లు తాగి అనారోగ్యాల పాలవుతున్నారు. మోతాదుకు మించి రసాయనాలు కలిపి, కల్తీ కల్లును తయారు చేసి ప్రజారోగ్యంతో ఆటలాడుతున్న కల్తీ కల్లు మాఫిపై ఉక్కుపాదం మోపాల్సిన అబ్కారీ శాఖ వారికి అండగా నిలుస్తుండడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రకృతి సిద్ధమైన తాటి, ఈత చెట్ల నుంచి తీసిన కల్లు ఆరోగ్యకరమైనది. స్వచ్ఛమైన ఈ కల్లును సేవించడం వల్ల కిడ్నీ సంబంధిత సమస్యలు సైతం తొలగిపోతాయి. సాధారణంగా చెట్ల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట్ల కల్తీ తక్కువ. డిమాండ్ మేరకు ఉత్పత్తి లేకపోవడం, అప్పటి వరకు ఈ వృత్తిపై ఆధారపడిన గీత కార్మికులు కూడా ప్రత్యామ్నయ మార్గాలను





ఎంచుకోవడం ఫలితంగా కల్లుకు కొరత ఏర్పడింది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో రోజు వారీ కూలీలు కృత్రిమగా లభించే కల్లుకు అలవాటుపడుతున్నారు. ప్రజల్లోని ఈ బలహీనతను లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన కొంత మంది కల్లు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. తక్కువ సమయలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆశతో క్లోరోహైడ్రేట్, డైజోఫామ్, అల్ఫాజోలమ్ వంటి ప్రమాదకరమైన రసాయనాలను వినియోగించి కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. లోకేశ్వరం మండల లోని రాజురా, మన్మథ్, బాగాపూర్, కనకాపూర్, అబ్దుల్లాపూర్ తదితర గ్రామాల్లో ఈ కల్తీ కల్లు ఎక్కువగా నడుస్తుంది. లోకేశ్వరం మండలంలో మొత్తం 40 దుకాణాలకు పైగా కల్లు దుకాణాలు కొనసాగుతున్నాయి.

ఒక లైసెన్సు తీసుకొని రెండు, మూడు చోట్ల కల్లు దుకాణాలు నిర్వహిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ నిబంధనల మేరకు ఒక లైసెన్సు తీసుకుంటే ఒకే దుకాణం నిర్వహించాల్సిన అధికారులకు మాముళ్లు ఇచ్చి రెండు, మూడు దుకాణాలు నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ముథోల్ నియోజకవర్గంలోని లోకేశ్వరం మండలంలో కల్తీ కల్లు యథేచ్ఛగా తయారు చేస్తున్న అబ్కారీ శాఖ మాత్రం మొద్దు నిద్ర వీడడం లేదు. మాముళ్ల మత్తులో జోగుతుండడంతో కల్తీ కల్లు తయారీపై నిఘా పెట్టడం లేదని ఆరోపణలున్నాయి. ప్రస్తుత గ్రాము క్లోరో హైడ్రెట్ (సీహెచ్) రూ. 700 నుంచి రూ. వెయ్యి వరకు ధర పలుకుతున్నది. దళారుల ద్వారా సీహెచ్ ను కల్లు దుకాణాలకు తరలిస్తున్నారు. ముఖ్యంగా రాత్రిళ్లు, తెల్లవారుజామున నిర్వాహకులకు పంపిణీ అవుతున్నది. కల్లు దుకాణాల్లో ఆకస్మిక తనికీలు నిర్వహించి శాంపుళ్లు సేకరిస్తే నూటికి నూరు శాతం కల్తీ కల్లు దందా తేటతెల్లం అవుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. సీహెచ్ ను తరలిస్తున్న మధ్యవర్తులను, దళారులను పట్టుకుని కేసులు నమోదు చేయాలని కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com